నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com



హైదరాబాద్ శనివారం 19-12-2020 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-2020 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :27 సంచిక:117 పేజీలు:4 వెల: రూ.1/-

హైకోర్టు ఆదేశాలతో ప్రభుత్వం అప్రమత్తం

సమస్యలు పరిష్కరించే దిశగా కసరత్తు
కోర్టు లేవనెత్తిన అంశాలపై నేడు సిఎం కెసిఆర్ సమీక్ష

హైదరాబాద్,డిసెబర్18(ఆర్ఎన్ఎ): వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్లపై పుంఖానుపుంఖాలుగా వస్తున్న విమర్శలు, హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో సీఎం కేసీఆర్ ఇప్పుడు పునరాలోచనలో పడ్డట్లు ఉంది. రిజిస్ట్రేషన్లకు ఆధార్ సహా పాన్, కులం, సోషల్ స్టేటస్, ఫోన్ నెంబర్, ఫ్యామిలీ మెంబర్ల వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అడగొద్దని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో.. ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహంపై ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారులతో శనివారం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించనున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు రెవెన్యూ ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్లకు సంబంధించి హైకోర్టు ఆదేశాల కాపీ ఇంకా ప్రభుత్వానికి అందలేదు. అందిన తర్వాత దానిపై కూలంకషంగా చర్చించి తగు నిర్ణయం తీసుకునేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశారు. హైకోర్టు నిర్ణయంపై సుప్రీంకోర్టుకు వెళ్లడమా ? లేదంటే తగు విధమైన విధివిధానాలు రూపొందించి రిజిస్ట్రేషన్ల పక్రియను చేపట్టడమా ? అనే అంశంపై రెవెన్యూ, న్యాయ శాఖల నిపుణులతో చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్ల పక్రియలో తాము ఇచ్చిన ఆదేశాలు పాటించడం లేదంటూ రాష్ట్ర ప్రభుత్వంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆధార్, కులం, కుటుంబసభ్యుల వివరాలు అడగబోమని హామీ ఇచ్చిన సర్కారు.. అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని మండిపడింది. 'స్వచ్ఛందం అంటూనే.. ఆధార్ తీసుకోవడమంటే కోర్టుకు ఇచ్చిన హామీని విస్మరించడమేనని ప్రభుత్వానికి తెలియదా?' అని నిలదీసింది. వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్ పక్రియలో ఆధార్ వివరాలు తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. సాఫ్ట్‌వేర్‌లో ఆధార్ కాలమ్ తొలగించే వరకు స్లాట్ బుకింగ్‌ను నిలిపివేయాలని సూచించింది. వీటీఐఎన్ జారీ చేయడాన్ని కూడా నిలిపివేయాలని తెలిపింది. కులం, కుటుంబసభ్యుల వివరాలు కూడా తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. రిజిస్ట్రేషన్ మాన్యువల్‌లో ఆధార్ సేకరణ సమాచార వివరాలన్నీ తొలగించాలని, నవరించిన మాన్యువల్‌ను కోర్టు ముందుంచాలని ఆదేశించింది. ధరణి పోర్టల్‌లో ఆధార్, కులం ఇతర వ్యక్తిగత వివరాలను నమోదు చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాల విచారణ సందర్భంగా గురువారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్రసింగ్ చౌహాన్, న్యాయమూర్తి జస్టిస్ బి.విజయ్‌సేన్ రెడ్డిల ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. వ్యక్తిగత వివరాలు నమోదు చేయబోమన్న హామీని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆధార్ ఇవ్వాలని ఎవరిపైనా ఒత్తిడి చేయడంలేదని, ఐచ్ఛికంగా ఇచ్చే వాళ్లనుంచి తీసుకుంటున్నామని ప్రభుత్వం చెప్పడంపైనా మండిపడింది. ఈనెల 10న ఏజీ కోర్టుకు ఇచ్చిన ప్రమాణపత్రంలో ఆధార్ అడగబోమని తెలిపిన విషయాన్ని గుర్తుచేసింది. ఆస్తుల రిజిస్ట్రేషన్ మ్యాన్యువల్‌లో అమ్మకందారు, సాక్షుల ఆధార్ వివరాలను అడుగుతున్నట్లు ధర్మాసనం గుర్తించింది. స్వచ్ఛందంగా ఇస్తేనే ఆధార్ తీసుకుంటున్నామని, ఎవరినీ బలవంతంగా కోరడం లేదన్న హామీపై తమకు నమ్మకం కలగడం లేదని వ్యాఖ్యానించింది. దీనిపై ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది. గిరిజన ప్రాంతాల్లోని భూములను ధరణిలో చేర్చడాన్ని సవాలు చేస్తూ వీరమల్లు, మరొకరు దాఖలు చేసిన వ్యాజ్యంలో విచారణ సందర్భంగా.. తమకు ఆ అధికారం ఉందని ప్రభుత్వం కౌంటర్ వేసింది. దీనిపై తాము అఫిడవిట్ వేస్తామని పిటిషనర్ తరపు న్యాయవాది చెప్పడంతో విచారణ వాయిదా పడింది.వీటన్నిటిపైనా అధికారులు ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై కసరత్తు చేస్తున్నారు. సిఎం సమీక్షలో ఈ అంశాలన్నీ పరిశీలనకు రానున్నాయి. వీటిని అధిగమించి ముందుకు సాగేందుకు సిఎం కెసిఆర్ నిర్ణయించినట్లు సమాచారం. ప్రజలకు మెరుగైన విధంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

పోతిరెడ్డిపాడుతో పాలమూరు ఎడారే

కేంద్రజలశక్తి శాఖకు ఫిర్యాదు చేసిన సంపత్

న్యూఢిల్లీ,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): పోతిరెడ్డిపాడు వల్ల తెలంగాణలో పాలమూరు-రంగారెడ్డి గాని నెట్టెంపాడు వంటి పరివాహక ప్రాంతమంతా కూడా ఎడారిగా మారే ప్రమాదముందని కాంగ్రెస్ నేత సంపత్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. అనేకసార్లు అనేక వేదికల ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని విజ్ఞప్తులు చేసినా చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారులు అక్రమంగా ప్రాజెక్టు నిర్మాణం చేపడుతున్నారని కేంద్ర జలశక్తి శాఖ జాయింట్ సెక్రటరీని సంపత్ కుమార్ కలిసి ఫిర్యాదు చేశారు.

ఏపీలో కడుతున్న ప్రాజెక్టులపై ఫిర్యాదు చేశారు. అనంతరం సంపత్ మీడియాతో మాట్లాడుతూ మా ఆవేదనలు, ఆక్రందనలు కేంద్ర జల శక్తి జాయింట్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్ళాం. పోతిరెడ్డిపాడు విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. కేంద్ర జలశక్తి శాఖ కూడా రెండు రాష్ట్రాలతో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. నీటి విషయం లో తెలంగాణ ప్రజల హక్కులను కాలరాస్తున్నారు. పర్మిషన్లు లేనటువంటి ప్రాజెక్టులను నిలుపుదల చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం. తెలంగాణ రాష్ట్ర ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతుంది. కృష్ణా బేసిన్ నుంచి కృష్ణా బేసిన్ హక్కులను కాలరాస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీటిని తీసుకువెళ్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవడానికి ప్రయత్నం చేయడం లేదు. దక్షిణ తెలంగాణ ప్రాంత ప్రజల ఆశలను అడియాశలు చేసే విధంగా ఉందని సంపత్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.

ఆన్‌లైన్ అప్పులకు మరొకరు బలి

ఆత్మహత్య చేసుకున్న గుంటూరు జిల్లా వాసి

హైదరాబాద్,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): అప్పు ఇచ్చిన ఆన్‌లైన్ సంస్థ వేధింపులు తట్టుకోలేక ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆన్‌లైన్ యాప్‌ల నుంచి రూ.50 వేల రుణం తీసుకుని, అధికవడ్డీలు చెల్లించలేక మనోవేదనతో తనువు చాలించాడు. గుంటూరు మంగళ గిరికి చెందిన సునీల్(29) హైదరాబాద్ నగరంలోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్నాడు. భార్య, అరునెలల కూతురుతో కలిసి రంగారెడ్డి జిల్లా కిస్మత్‌పూర్‌లో నివసిస్తున్నాడు. కరోనా పరిణామాల నేపథ్యంలో సునీల్ ఉద్యోగం పోయింది. దీంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురైన అతడు పలు ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా మొత్తం రూ.50 వేలు అప్పు చేశాడు. 30 శాతం వడ్డీతో డబ్బులు చెల్లించాలని యాప్‌ల నిర్వాహకులు ఇటీవల అతడిపై తీవ్ర ఒత్తిడి చేశారు. వీటితో పాటు సునీల్‌కు వ్యక్తిగతంగా మరో రూ.6 లక్షల అప్పు ఉంది. మూడు నెలల క్రితం స్వగ్రామంలో ఉన్న భూమిని విక్రయించి తల్లిదండ్రులు ఆ అప్పు చెల్లించారు. అనంతరం తండ్రి వెంకటరవణ సునీల్‌కి మరో రూ.లక్ష కూడా ఇచ్చాడు. అయితే, ఆన్‌లైన్ యాప్ నిర్వాహకుల వేధింపులు తీవ్రమవడంతో పది రోజులక్రితం సునీల్ సైబర్ క్రైంకు ఎస్ఎంఎస్ ద్వారా ఫిర్యాదు చేశాడు. పోలీసులు స్వయంగా ఠాణాకు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించగా సునీల్ వెళ్లలేదు. ఇదిలా ఉండగా, అతడికి మూడు రోజులక్రితం బంజారాహిల్స్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో రూ.7 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం వచ్చింది. బుధవారం మధ్యాహ్నం కంపెనీ నిర్వాహకులు కాల్ చేయగా, 'నేను ఆత్మహత్య చేసుకుంటున్నాను.. ఉద్యోగం మరొకరికి ఇవ్వండి'అని చెప్పి కాల్ కట్ చేసి ఫోన్ స్విచ్‌ఆఫ్ చేశాడు. సునీల్ డిఫాల్టర్ అంటూ బంధువులకు మెసేజ్‌లు ఆన్‌లైన్‌లో అప్పులు ఇచ్చిన యాప్‌ల నిర్వాహకులు సునీల్ ఫోన్ డేటాను హ్యాక్ చేసి, అతడి స్నేహితులు, బంధువులకు 'సునీల్ డిఫాల్టర్'అని అతడి ఫొటోతో మెసేజ్‌లు పంపారు. దీంతో సునీల్ తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. బుధవారం రాత్రి భోజనం చేసేందుకు రమ్మని సునీల్ భార్య తలుపు తట్టగా స్పందన లేకపోవడంతో, కిటికీ లోంచి చూడగా అతడు ఉరేసుకొని కనిపించాడు. సమాచారం అందుకున్న పోలీసు లు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. గురువారం ఉస్మానియా ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు.

బస్సులోయలో పడి మహిళ మృతి.. 70 మందికి గాయాలు

ఇండోర్,డిసెంబర్18: మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వలస కూలీలతో వెళ్తున్న బస్సు అదుపుతప్పి లోయలో పడి మహిళ మృతి చెందగా 70 మందికిపైగా గాయపడ్డారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి నుంచి వలసకూలీలు గుజరాత్ రాష్ట్రంలోని సూరత్‌కు వెళ్తుండగా జాతీయ రహదారి-47పై గురువారం అర్ధరాత్రి ఈ దుర్ఘటన జరిగింది.స్థానికులు బస్సు అద్దాలను పగులగొట్టి క్షతగాత్రులను బయటకు తీసుకువచ్చి సమీప ఆసుపత్రులకు తరలించారు. మద్యం మత్తులో డ్రైవర్ బస్సుపై నియంత్రణ కోల్పోవడంతో 40 అడుగుల లోతు లోయలోకి దూసుకెళ్లిందని పోలీసులు తెలిపారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నామని రాజ్‌ఘఢ్ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జి లోకేశ్ భదోరియా చెప్పారు. ప్రమాదంలో బస్సు పూర్తిగా ధ్వంసమైందని, గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు.

వ్యవసాయ చట్టాలు రాత్రికిరాత్రే తెచ్చినవి కాదు

వ్యవసాయ చట్టాల వెనక ఎలాంటి దురుద్దేశాలు లేవు
రైతులు చట్టాలపై నమ్మకం ఉంచాలి
ఎప్పుడో రావాల్సిన చట్టాలను తీసుకుని వచ్చాం
అన్ని పార్టీల మేనిఫెస్టోల్లో ఇవి కనిపిస్తాయి
స్వామినాథన్ సిఫార్సులను ఎందుకు అమలు చేయలేదు
రైతులను ప్రతిపక్షాలు తప్పుదోవ పట్టిస్తున్నాయి
మధ్యప్రదేశ్ రైతులతో వర్చువల్ సమావేశంలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): వ్యవసాయ చట్టాలు రాత్రికి రాత్రి తీసుకొచ్చినవి కావని, దీని వెనుక దశాబ్దాల పాటు చర్చలు, సంప్రదింపులు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కేంద్రం నూతనంగా తీసుకొచ్చిన వ్యవసాయ చట్టాలపై ప్రజలు, రైతులు నమ్మకం ఉంచాలని ప్రధాని నరేంద్ర మోదీ అభ్యర్థించారు. మంచి ఉద్దేశాలతోనే ఈ చట్టాలను తీసుకొచ్చామని, ఎలాంటి దురుద్దేశాలూ లేవని తేల్చి చెప్పారు. కనీస మద్దతు ధర కొనసాగుతుందని, దానికి ఎలాంటి ఆటంకమూ కలగదని పునరుద్ఘాటించారు. ఈ చట్టాలను వ్యతిరేకిస్తూ ఢిల్లీలో రైతులు ఆందోళన చేపట్టిన నేపథ్యంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మధ్యప్రదేశ్ రైతులతో వర్చువల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇతర దేశాల రైతులు కొత్త కొత్త టెక్నాలజీలతో ముందుకు దూసుకెళ్తున్న వేళ మన దేశ రైతులు వెనుకబడేలా చేయడం సమంజసం కాదు. కొత్త చట్టాల గురించి ఇప్పుడు ఎన్నో చర్చలు జరుగుతున్నాయి. కానీ ఇవి ఎప్పుడో తీసుకుని రావాల్సిన చట్టాలు. మన రైతులు కూడా కొన్ని దశాబ్దాలుగా వీటిని డిమాండ్ చేస్తున్నారు. గతంలో పార్టీల మేనిఫెస్టోలు చూసినా ఇవే హామీలు కనిపిస్తాయి అని మోదీ స్పష్టం చేశారు. సందర్భంగా ప్రతిపక్షాలపై కూడా మోదీ మండిపడ్డారు. తాము రాజకీయంగా లబ్ది పొందడానికి రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రతిపక్షాలకు చట్టాలతో ఎలాంటి సమస్యా లేదు. కానీ వాళ్లు హామీ ఇచ్చిన నెరవేర్చలేని దానిని మోదీ చేసి చూపించాడన్నదే వారి బాధ. నేను చేతులు జోడించి ప్రతిపక్షాలకు ఒక్కటే చెప్పదలచుకున్నాను. దయచేసి, మీకు క్రెడిట్ కావాలంటే తీసుకోండి. నేను రాజకీయ పార్టీల మేనిఫెస్టోలకు క్రెడిట్ ఇస్తాను అని మోదీ అన్నారు. వాళ్లు అధికారంలో ఉన్నపుడు స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయలేదని మోదీ విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ రిపోర్ట్‌ను వెలికి తీసి అమలు చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ తప్పుడు హామీల గురించి మధ్యప్రదేశ్ రైతులకు బాగా తెలుసు అని ఆయన అన్నారు. రైతులకు రుణమాఫీ అన్నారు. మరి మీ అందరికీ దాని వల్ల లబ్ది కలిగిందా అని రైతులను అడిగారు. వాళ్లు చిన్న,రైతులకు రుణ మాఫీ చేయలేదని, పెద్ద రైతులే దీని వల్ల లబ్ది పొందారని ఆరోపించారు. కనీస మద్దతు ధరను తొలగించే ప్రసక్తే లేదని కూడా ప్రధాని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఒకవేళ తమకు ఎంఎస్‌పీని తీసివేసే ఉద్దేశమే ఉంటే.. ఎందుకు స్వామినాథన్ కమిషన్ రిపోర్ట్‌ను అమలు చేస్తామని ప్రశ్నించారు. మద్దతు ధర విషయంలో తమ ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉన్నదనీ, అందుకే ప్రతి ఏటా పంట వేయకముందే మద్దతు ధరను ప్రకటిస్తున్నామని మోదీ చెప్పారు. దీనివల్ల రైతులు పంట వేసేటప్పుడే సులువుగా లెక్కలు వేసుకోగలుగుతారని ఆయన అన్నారు. నూతనంగా తీసుకొచ్చిన వ్యవసాయ చట్టాలను రాత్రికి రాత్రే తీసుకురాలేదని, గత 20,30 సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూలంకషంగా చర్చించాయని అన్నారు. దేశంలోని వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు, కాస్త ప్రోగ్రెసివ్ భావాలతో ఆలోచించే రైతులు ఈ వ్యవసాయ సంస్కరణలను కోరుకున్నారని మోదీ పేర్కొన్నారు. కొందరి రాజకీయ పునాదులు కూకటి వేళ్లతో నహా కదులుతున్నాయి కాబట్టే, నూతన చట్టాల పేరుతో రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. నూతన చట్టాలపై ఇప్పుడు లబోదిబోమంటూ కన్నీరు కారుస్తున్న వారు, ఎనిమిదేళ్లుగా స్వామినాథన్ రిపోర్టులను ఎందుకు తొక్కిపెట్టారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ గతంలో హామీ ఇచ్చిన విధంగా ఎన్నడూ రైతుల రుణాలను మాఫీ చేయలేదని మోదీ విమర్శించారు. ఎంతైతే రుణమాఫీ చేశారో... అదంతా కాంగ్రెస్ పార్టీ బంధువులకు, వారి అనుయాయులు మాత్రమే ఆ లాభాన్ని పొందేవారని మోదీ వ్యాఖ్యానించారు.

కేవలం పెద్ద రైతుల రుణాలను మాఫీ చేసి, కాంగ్రెస్ చేతులు దులుపేసుకుందని, పెద్ద రైతుల రుణాలు మాఫీ చేసి, పనైపోయిందని చేతులు దులుపేసుకుందని మోదీ దుయ్యబట్టారు. తన పదేళ్ల పదవీ కాలంలో కాంగ్రెస్ 50 వేల కోట్ల రుణాలను మాఫీ చేసిందని చెప్పుకుందని, తమ హయాంలో మాత్రం 'కిసాన్ సమ్మాన్ యోజన' అనే పథకం కింద ప్రతి యేడాది 75 వేల కోట్ల రూపాయలను రైతులకు ఇస్తున్నామని ఆయన గుర్తు చేశారు.

రైతులను భ్రమల్లో ఉంచుకోవడం ప్రతిపక్షాలను మానుకోవాలని, ఈ నూతన చట్టాలను అమలులోకి తెచ్చి ఆరు నెలలు గడిచాయని, ఈ ఆరు నెలలు మౌనంగా ఉన్న విపక్షాలు హఠాత్తుగా ఉద్యమాన్ని లేవదీశాయని తీవ్రంగా ధ్వజమెత్తారు. రైతుల భుజాలపై తుపాకులను పెట్టి కాలుస్తున్నారని మోదీ తీవ్రంగా వ్యాఖ్యానించారు. నాకేమీ క్రెడిట్ అవసరం లేదు. ఇవ్వకండి కూడా. మీమీ పాత మేనిఫెస్టోలకు ఆ క్రెడిట్ ఇచ్చుకోండి. నేను రైతుల మేలునే కోరుకుంటాను. రైతులను భ్రమల్లో ఉంచకండి అని మోదీ తీవ్రంగా మండిపడ్డారు. వ్యవసాయ సంస్కరణలు జరగడం ప్రతిపక్షాల బాధ కాదని, ఇన్నాళ్ల పాటు తాము చేయని మంచి పనులను మోదీ చేశారు కాబట్టే ప్రతిపక్షాలు ఈ విషయంలో అంత మొండిగా వ్యవహరిస్తున్నాయని మోదీ అన్నారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వం రైసన్ లో నిర్వహించిన కిసాన్ కల్యాణ్ కార్యక్రమంలో వర్చువల్‌గా ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాల్గొన్నారు. కిసాన్ కల్యాణ్ పథకం ప్రారంభించిన ప్రధాని అనంతరం మధ్యప్రదేశ్ రైతులను ఉద్దేశించి వర్చువల్ విధానంలో మాట్లాడారు. మధ్యప్రదేశల్?లో ఇవాళ.. 35 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి రూ. 16 వేల కోట్ల రూపాయలు జమ అయినట్లు ప్రధాని తెలిపారు. ఖరీఫ్‌లో పంట నష్టపోయిన వారికి ఈ మొత్తం పరిహారం శివరాజ్‌సింగ్ ప్రభుత్వం అందించింది.ఇవాళ, తాము వేలమంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు ఇచ్చామని మోదీ తెలిపారు. గతంలో ఇవి రైతులందరికీ అందుబాటులో లేవని..అయితే ప్రతి ఒక్క రైతుకి కిసాన్ క్రెడిట్ కార్డు అందేలా తాము రూల్స్ ని మార్చామని తెలిపారు. రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాల్సిన అవసరం ఉందన్నారు. గోదాముల సామర్థ్యం పెంచడంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. గిడ్డంగుల సదుపాయం రైతులకు అతి ముఖ్యమైనదని పేర్కొన్నారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న సమయంలో ప్రధాని భావోద్వేగానికి లోనయ్యారు. రైతులను తప్పుదోవ పట్టించవద్దని విపక్షాలకు చేతులు జోడించి అభ్యర్థించారు. సాగు చట్టాల విషయంలో రైతులను తప్పుదోవ పట్టించే ధోరణిని విపక్షాలు మానుకోవాలన్నారు.

కొత్త వ్యవసాయ చట్టాలు వ్యర్థం

హైదరాబాద్,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): కొత్త వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని రైతులు చేస్తున్న డిమాండ్ సరైందే అని ప్రఖ్యాత జర్నలిస్టు పీ సాయినాథ్ తెలిపారు. ఈ సమస్య పరిష్కారంలో తాను ఎవరి పక్షాన నిలవడంలేదన్నారు. రైతులతో చర్చలు నిర్వహించి సమస్య పరిష్కారం కోసం ప్రయత్నాలు చేయాలంటూ ఇటీవల సుప్రీంకోర్టు ఓ సూచన చేసింది.

ఈ నేపథ్యంలో జర్నలిస్టు సాయినాథ్ తన అభిప్రాయం వెల్లడించారు. వ్యవసాయ చట్టాల్లోని 2, 14, 15 పాయింట్లను సవరించాలని ప్రభుత్వం భావిస్తున్నదంటే, వాటిల్లో ఎంత లోపం ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు.

80 నుంచి 90 శాతం వరకు లోపాలు ఉన్న చట్టాలను సవరించడం వ్యర్థమని జర్నలిస్టు సాయినాథ్ అన్నారు. కొత్త రైతు చట్టాలు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. రాజ్యాంగ వ్యతిరేక చట్టాలను సవరించగలమా, వాటిని రద్దు చేయడమే ఉత్తమం అని అన్నారు. వ్యవసాయ చట్టాలపై చర్చించేందుకు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ఏర్పాటు చేయాలని సాయినాథ్ కోరారు.

స్వయం సహాయక గ్రూపులకు సాయం

పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కార్యదర్శి

హైదరాబాద్,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో స్వయం సహాక గ్రూపులను ప్రభుత్వ పెద్దయెత్తున ప్రోత్సహిస్తోందని పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కార్యదర్శి సందీప్‌కుమార్‌సుల్తానియా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్వయం సహాయక గ్రూపులు అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. స్వయం సహాయక గ్రూపులకు చెందిన మహిళలకు జీవనోపాధిని మరింత మెరుగుపర్చాల్సిన అవసరం ఉందని అన్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ(నిఫ్ట్), సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పావర్టీ (సెర్ ?ప) సంయుక్తంగా నిఫ్ట్ క్యాంపస్‌లో నిర్వహించిన వర్క్‌షాప్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక మహిళా గ్రూపులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ వర్క్‌షాప్‌ను ప్రారంభించిన నిఫ్ట్ డైరెక్టర్ విజయ్‌కుమార్ మంత్రి మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా మహిళల చేతి వృత్తులను ప్రోత్సహించానికి పలు కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఈసందర్భంగా నిఫ్ట్, సెర్ప్ సంయుక్తంగా చేతి వృత్తులకు, చేనేత, ప్యాకేజింగ్, లేబులింగ్, బ్రాండింగ్ వంటి ఉత్పత్తులను ప్రజల డిమాండ్‌కనుగుణంగా స్వయం సహాయక గ్రూపుల ద్వారా ఉత్పత్తి చేసేందుకు ప్రోత్సహించాలని ఈ కార్యక్రమంలో నిర్ణయించారు.

యూపిలో రైతుల నిరసనలు

-నోటీసులు జారీ చేసిన అధికారులు

లక్నో,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా నిరసనలు చేస్తున్న ఆరుగురు రైతులకు ఉత్తరప్రదేశ్ అధికారులు నోటీసులు జారీ చేశారు. తొలుత రూ.50 లక్షల చొప్పున వ్యక్తిగత బాండ్లు సమర్పించాలని కోరిన అధికారులు అనంతరం దానిని రూ.50 వేలకు సవరించారు. భారతీయ కిసాన్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజ్‌పాల్ సింగ్ యాదవ్, రైతు నాయకులు జైవీర్ సింగ్, బ్రహ్మచారి యాదవ్, సతేంద్ర యాదవ్, రౌదాస్, వీర్ సింగ్‌కు ఈ మేరకు నోటీసులు జారీ చేసినట్లు సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ దీపేంద్ర యాదవ్ తెలిపారు. కొంత మంది వ్యక్తులు రైతులను ప్రేరేపిస్తున్నారని, శాంతి భద్రతల ఉల్లంఘన జరుగవచ్చని హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ నుంచి తమకు నివేదిక వచ్చిందని ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో తొలుత రూ.50 లక్షల వ్యక్తిగత బాండ్లను రైతుల నుంచి కోరగా వారు అభ్యంతరం చెప్పడంతో రూ.50 వేలకు తగ్గించినట్లు వివరించారు. మరోవైపు తాము శాంతియుతంగానే నిరసనలు చేస్తున్నామని, ఎలాంటి నేరాలకు పాల్పడలేదని భారతీయ కిసాన్ యూనియన్ (అస్లీ) జిల్లా అధ్యక్షుడు రాజ్‌పాల్ సింగ్ యాదవ్ తెలిపారు. దీంతో తాము వ్యక్తిగత బాండ్లు సమర్పించబోమని చెప్పారు. మమల్ని ఉరి తీసినా లేదా జైలుకు పంపినా సరే రైతు హక్కుల పోరాటంపై వెనక్కి తగ్గబోమని హెచ్చరించారు.

బిజెపిలో చేరిన కంటోన్మెంట్ నేతలు

తెలంగాణలో గాంధీభవన్ ఖాళీ కావడమే
బిజెపి పట్ల ప్రజల్లో నమ్మకం పెరుగుతోందన్న మురళీధర్ రావు

హైదరాబాద్,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీకి తామే సరైన ప్రత్యామ్నాయమని ప్రజలు గుర్తించారరని బిజెపి సీనియర్ నాయకుడు మురళీధర్ రావు అన్నారు. బీజేపీలోకి వరదలా చేరికలు కొనసాగుతున్నాయన్నారు. ప్రస్తుతం మిగతా పార్టీలు పోటీపడి మరీ ఖాళీ అవుతున్నాయని చెప్పారు. గాంధీభవన్ త్వరలోనే ఖాళీ అవడం ఖాయమన్న ఆయన.. కాంగ్రెస్ పార్టీ ఇకపై మ్యూజియంలోనే కనిపించే అవకాశముందన్నారు. హైదరాబాద్‌లో పలు పార్టీల నేతలు బీజేపీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మోడీ నాయకత్వంలో మాత్రమే తెలంగాణలో బిజెపి ముందుకు పోతుందన్న నమ్మకం ప్రజల్లో ఏర్పడిందన్నారు. అందుకే వివిధ పార్టీల నుంచి చేరికలు సాగుతున్నాయిన అన్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదన్నారు. మరోవైపు తెలంగాణ రాజకీయాల్లో వలసల పర్వం జోరందుకుంది. దుబ్బాక ఉపఎన్నిక గెలుపుతో పాటు జీహెచ్ఎంసీ ఇచ్చిన ఫలితాల జోష్‌తో బీజేపీ వలసలపై దృష్టి పెట్టింది. ఇతర పార్టీల్లోని అసంతృప్తి నేతలనే టా÷-గం÷టగా బీజేపీ రాజకీయం మొదలైంది. ఈ నేపథ్యంలోనే టీఆర్ఎస్‌లోని కీలక నేతను బీజేపీలోకి ఆహ్వానించారు. బీజేపీ నేత మురళీధర్‌రావు సమక్షంలో కంటోన్మెంట్ మాజీ వైస్ చైర్మన్ జంపాన ప్రతాప్, బోర్డు సభ్యుడు లక్ష్మణ్ పార్టీలో చేరారు. ఏడాదీ కాలంగా బీజేపీకి చెందిన కొందరు సీనియర్ నాయకులు ఆయనను పార్టీలోకి ఆహ్వానించి నిస్తూ వస్తున్నారు. ఇప్పటి వరకూ వేచి చూసే ధోరణి అవలంబించిన జంపన తాజాగా అందుకు సమ్మతి వ్యక్తం చేసినట్లు తెలిసింది. దివంగత నేత కాంగ

నేటినిజం
శనివారం 19-12-2020

ప్రజా సమస్యలే ఎజెండా కావాలి !

ధరణితో సమస్యలే ఉండవని సిఎం కెసిఆర్ చెప్పినా..ఇప్పుడు ప్రజలు సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తోంది. గత కొన్ని రోజులుగా ధరణితో మూలనపడ్డ రిజిస్ట్రేషన్ల వ్యవహారంలో ఊరూవాడా ఆందోళనలు సాగుతున్నాయి. ప్రధానంగా రియల్టర్లు కూడా ఆందోళన చెందుతున్నారు.దీనికంతటికీ కారణం సిఎం కెసిఆర్ అధికారులను పూర్తిగా నమ్మడమే అని చెప్పకతప్పదు. సరైన సాంకేతికతను అందిపుచ్చుకోవడం లో అధికారులు తప్పుదోవ పట్టించారని చెప్పాలి. లేదా అనుయాయులకు పనులు అప్పగించడం వల్ల తప్పిదాలు జరిగాయా అన్నది ఆలోచన చేయాలి. దేశంలో ఎన్నో ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీలు ఉన్నాయి. వాటిలో దేనికో ఓదానికి పని అప్పగించి ఉంటే సమస్యలను కూడా అవి చిటికెలో పరిష్కరించేవి. అలా గాకుండా సొంతంగా పనులు చేపట్టేలా అధికారులుచేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. సిఎం కెసిఆర్ ఓ ఉదాత్త ఆశయంతో తీసుకున్న ధరణి పోర్టల్ సమస్యలకు కారణం కావడం నిజంగా దారుణం.దరణితో భూ సమస్యలే ఉండవని సిఎం కెసిఆర్ పదేపదే చెబుతూ వచ్చారు. కానీ జరిగిన వ్యవహారాలు, వస్తున్న ఆరోపణలు చూస్తుంటే సమస్యలు యధాతథంగా ఉన్నాయి.దీనికి అధికారులు బాధ్యత వహించాలి. ఇలాంటి తప్పుడు సలహాలు ఇచ్చినందుకు అలాంటి వారిని దూరం పెట్టాలి. ఒక బృహత్తర కార్యక్రమం తీసుకున్నప్పుడు లోతుగా అధ్యయనం చేసి ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ఏర్పడ్డ తరవాత ఉత్పన్నం అవుతున్న అనేకానేక సమస్యల విషయంలో కప్పదాటు వ్యవహారాలు సరికాదు. ధరణి, వ్యయసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్, ఉపాధ్యాయ,ఉద్యోగుల సమస్యలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, పోస్టుల భర్తీ, దేవాలయ భూముల సమస్యలు, పోడు భూముల పట్టాలు, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమస్యలు ఉన్నాయి. సిఎం కెసిఆర్ చుట్టూ చేరిన కెటిఆర్, కవిత, సంతోష్,హరీష్ రావు లాంటి వారు వీటిపై ఎందుకు ఆలోచన చేయడం లేదన్నది ముఖ్యం. ఆయనతో ఈ సమస్యలను ఎందుకు చర్చించడం లేదన్నది ముఖ్యం. కోటరీగా ఉన్న వీరు ఇతరలను ప్రగతిభవన్‌కు అడుగు పెట్టనీయడం లేదు. ఇతరులు తమ ఆలోచనలను సిఎం కెసిఆర్‌తో పంచుకునేలా చేయడం లేదు. మొదటి పర్యాయం ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణలో అనేక సమస్యలను ప్రస్తావించిన సిఎం కెసిఆర్ ఇప్పుడు సమస్యలు లేవన్న రీతిలో ఉంటున్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యలపై అంతగా శ్రద్ధపెట్టక పోవడం వల్లనే సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయా అన్న సందేహాలు కలుగుతున్నాయి.

రోజుల తరబడి ఫామ్ హౌస్‌కే పరిమితం అవుతూ నగరానికి వచ్చినా ప్రగతి భవన్ గడప దాటడానికి కూడా ఆయన ఇష్టపడడం లేదన్న ప్రచారంలో నిజం ఎంతో ఆత్మపరిశీలన చేసుకోవాలి. దీనికితోడు స్వయంగా కెటిఆర్ కూడా సిఎం ప్రతిదానికీ రావాలా అంటూ దెప్పిపొడుపు మాటలు మాట్లాడుతున్నారు. ఎప్పుడూ రాజకీయాలు అవసరం లేదు. పనులు చేసుకుంటూ పోతే..సమస్యలు వచ్చినప్పుడు సీరియస్‌గా స్పందిస్తే సిఎం రాకున్నా ప్రజలు పట్టించుకోరు. సమస్లయను రాజకయా కోణంలో చూస్తున్నంత సేపు అవి పరిష్కారం కావు. ప్రజల కోణంలో ప్రతి సమస్యను చూడగలిగితే ఉత్తమమైన ప్రభుత్వంగా ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోవచ్చు. ఇకపోతే హైదరాబాద్, వరంగల్ వరదల విషయంలో సర్కార్ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపించింది. ఇకపోతే గతంలో ప్రజలు సచ ఇవాలయానికి వచ్చి అధికారులకు, మంత్రులకు విన్నవించేవారు. తెలంగాణ వచ్చిన తరవాత అలాంటి అవకాశాలు ఇవ్వడం లేదు. దీనికితోడు ఉన్న సచివాలయం కూల్చివేతతో దేశంలో సచివాలయం లేని రాష్ట్రంగా అది తెలంగాణ ఉండిపోయింది. ప్రజలను కలుసుకోకుండా ఉంటున్న ముఖ్యమంత్రి కూడా కేసీఆర్ మాత్రమే అన్న ప్రచారం కూడా ఉంది. ప్రజలనే శత్రువులుగా భావించి ప్రగతిభవన్ పరిసరాలకు ఎవరూ రాకుండా శత్రుదుర్భేద్యంగా రక్షణ వ్యవస్థ ఏర్పాటు చేసుకున్న కేసీఆర్ ప్రగతిభవన్‌లో తనకు తాను బందీ అయ్యారన్న విమర్శలు బాగా వస్తున్నా స్పందించడం లేదు. సంక్షేమ ఫలాలు అందుకుంటున్న ప్రజలు తన పార్టీకి విధేయులుగా ఉంటారన్న ఏకైక విశ్వాసంతో పాలన చేయడం వల్ల అనేకానేక సమస్యలు వస్తున్నాయి. నిరుద్యోగం పెరుగుతూ పోతున్న తరుణంలో యువతలో గూడుకట్టుకున్న అసంతృప్తిని పసి గట్టడంలో పాలకులు విఫలమయ్యారు. ప్రధాన మీడియాను అదుపు చేయగలిగినా సోషల్ మీడియాలో కేసీఆర్ వ్యతిరేక ప్రచారాన్ని యువత ముమ్మరం చేసింది. అసలు మీడియానే ఎందుకన్న ధోరణి కూడా సరికాదు. ప్రభుత్వ విధానాలను, పాలనాయంత్రాంగం వైఫల్యాలను ఎవరైనా ఎత్తిచూపితే వారిని శత్రువు లుగా చూడడం వల్ల కూడా సమస్యలు పెరుగుతున్నాయి. ఆరున్నరేళ్ల పాలన తర్వాత వెనక్కి తిరిగి చూసుకుంటే రాజకీయాల్లో కేసీఆర్‌కు శత్రువులు పెరుగుతన్నారు. డబ్బున్న వాళ్లకే కెసిఆర్ దగ్గరగా ఉంటున్నారన్న ఆరోపణలు బాగా ప్రచారం సాగుతున్నాయి. ఇన్నాళ్లూ కాలం కలిసొచ్చింది కనుక ఈ లోపాలేమీ కనిపించి ఉండకపోవచ్చు. తెలంగాణలో ఇప్పుడు కేసీఆర్‌కు ప్రతికూల పరిస్థితులు నెలకొన్నాయి. ఆయన చెప్పే మాటలను నమ్మి ఉద్యమించే పరిస్థితిలో తెలంగాణ ప్రజానీకం లేదు. తెలంగాణకు గుండెకాయ వంటి హైదరాబాద్‌లోనే కేసీఆర్ పరాభవాన్ని చవిచూశారు. దీనికి కారణాలు వెతుకుతూనే... అనేకానేక సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలి. కుటుంబ పెత్తనాన్ని పక్కన పెట్టి తెలంగాణ ఉద్యమంలో అండగా ఉన్న వారతో చర్చించి ముందుకు సాగాలి. సమస్యలను పరిష్కరించడానికి ఇది మంచి సమయం. అందుకు ఇప్పుడున్న మూడేళ్ల సమయం చాలు. సమస్యలు కూడా పరిష్కరించలేని కఠినమైనవేమీ కాదని కూడా గుర్తించాలి. అందువల్ల కెసిఆర్ పట్ల ప్రజల్లో ఆరాధ్యభావం పెరుగుతుందే తప్ప తగ్గదు. కెసిఆర్ అంటే ప్రజల మనిషి అన్న పరిస్థితి రావాలి. అందుకు క్షేత్రస్థాయిలో పనులు జరగాలి. నమ్మకస్తులైన లీడర్లను, అధికారులను వెంట ఉంచుకోవాలి. అప్పుడే లక్ష్యం నెరవేరుతుంది.

కూరగాయల వ్యర్థాలతో సేంద్రియ ఎరువులు

-ఎరువుల తయారీపై అగ్రి వర్సిటీ దృష్టి

హైదరాబాద్,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): కూరగాయాల వ్యర్థాలతో జిహెచ్ఎంసి సహకారంతో సేంద్రియ ఎరువుల తయారికీ చర్యలు తీసుకోబోతున్నారు. సేంద్రీయ ఎరువుల తయారీకి శ్రీకారం చుడతామని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ప్రవీణ్‌రావు గతంలోనే ప్రకటించారు. ఈ మేరకు పరిశోధనలు చేస్తున్నారు. కూరగాయల మార్కెట్లలో వెలువడుతున్న వ్యర్థాలను విశ్వవిద్యాలయానికి ఇచ్చే వ్యవసాయ పరిశోధనా క్షేత్రంలో సేంద్రీయ ఎరువుల తయారీకి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని వీసీ చెప్పారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని వర్సిటీ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మార్కెట్ల నుంచి వ్యర్థాలను సేకరించి నేరుగా వర్సిటీకి తరలించేలా ఏర్పాట్లు చేయాలని కోరామని అన్నారు. నగరంలో కూరగాయల వ్యర్థాలతో సేంద్రియ ఎరువులు తయారు చేయడానికి వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులు ముందుకు రావడంతో సమస్య తీరుతుందని భావిస్తున్నారు. కూరగాయల వ్యర్థాలతో వర్మికంపోస్టు తయారు చేసే విధానంపై చర్చించారు. నగరంలో పలు కేంద్రాల నుంచిఈ సేంద్రీయ ఎరువులను రైతులకు తక్కువ ధరకు సరఫరా చేస్తామన్నారు. ప్రస్తుతం దక్షిణమండలం పరిధిలోని మర్కెట్ల నుంచి రోజుకు 20 టన్నుల వ్యర్థాలు వస్తున్నట్లు జీహెచ్ఎంసీ అధికారులు పేర్కొన్నారు. ఇప్పటికే ఆయా కూరగాయాల మార్కెట్‌ల నుంచి వ్యర్థాలను సేకరిస్తున్నామని, ప్రస్తుతం అవి వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నామని చెప్పారు. ఇక నుంచి విశ్వవిద్యాలయం అధికారులు సూచించిన స్థలంలో తెచ్చి వేసేలా ఏర్పాట్లు చేస్తామని మున్సిపల్ అధికారులు తెలిపారు.

సామాజిక తెలంగాణ ఆకాంక్ష తీరలేదు

-సమస్యల పరిష్కారంలో పాలకుల విఫలం: సిపిఐ

ఆదిలాబాద్,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డ తరవాత పాలకులు మారారరని, పాలన మారలేదని సిపిఐ జిల్లా నాయకుడు కలవేన శంకర్ అన్నారు. టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. స్వరాష్ట్రంలో కూడా ఆత్మహత్యలు ఆగలేదని తెలిపారు. ఇది బాధాకరమైన విషయమన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, సంస్కృతికంగా ప్రజలకు పెద్ద మార్పు జరగలేదని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక కూడా పరిస్థితులు మారలేదన్నారు. తెలంగాణ సమస్య అంటే భూమి, నీళ్ల సమస్యేనని చెప్పారు. దానికోసమే కొట్లాట జరిదిందన్నారు. కానీ అదే నెరవేర లేదన్నారు. మా భూములు మాకని తెలంగాణ ప్రజలడిగినప్పుడు మీ భూములు మీకు కాదు, మూడున్నర ఎకరాలు ఇస్తామన్నారు, ఆచరణలో ఎవరికీ ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఇంటికో ఉద్యోగమన్నారు, ఏదని అడిగితే సమాధానం లేదని తూర్పార బట్టారు. కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య అన్నారు...ఇది కూడా అతీగతి లేదని మండిపడ్డారు. పింఛన్ పెంచారు, భార్యకిస్తే భర్తకు లేదు, భర్తకిస్తే భార్యకు లేదని వృద్ధుల ఉసురు పోసుకుంటున్నారని ధ్వజమెత్తారు. గూడు లేని వాళ్లకు రెండు పడక గదుల ఇళ్లు ఇస్తామని చెప్పిన పాలకులు విఫలమయ్యారని అన్నారు. ఆనాటి నుంచి ఇప్పటి వరకు భూ సమస్య అనేది పరిష్కారం కాలేదన్నారు. రాష్ట్రంలో గ్రామ స్వరాజ్యమనేది గంగలో కలిసిందని మండిపడ్డారు. అన్ని వర్గాల సామాజిక న్యాయం కోసం మరో తెలంగాణ సామాజిక ఉద్యమం రావాల్సి ఉందన్నారు.

విడతల వారిగా ఇళ్లు మంజూరు

-శరవేగంగా డబుల్ ఇళ్ల నిర్మాణాలు

ఖమ్మం,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్‌బెడ్‌రూం పథకంలో భాగంగా ఇళ్లను నాణ్యతా ప్రమాణాలు పాటించి నిర్మించడం జరుగుతుందని మంత్రి పువ్వాడ అజయ్ అన్నారు. దశలవారీగా పేదలందరికీ ఇళ్లు నిర్మిస్తామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం జోరుగా సాగుతోందని అన్నారు. విడతల వారిగా డబుల్ ఇళ్లను నిర్మించేందుకు సిద్ధమైంది. త్వరలోనే ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టి పూర్తిచేసి లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు. రైతులను దళారులను నమ్మి మోసపోకుండా ఉండేందుకు కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర కల్పిస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులను రాజును చేయడమే ధ్యేయంగా రైతుబంధు, బీమా పథకాలతో పాటు గిట్టుబాటు ధర కల్పించిందన్నారు.

చివరి దశకు చేరుకుంటున్న పత్తి అమ్మకాలు

ఆదిలాబాద్,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): ఎప్పటిలాగే పత్తి అమ్మకాలు చివర దశకు చేరుకోవడంతో ధరలు మెల్లగా పెరుగుతున్నారు. మద్దతు ధర కంటే మార్కెట్‌లో పత్తికి ఎక్కువ ధర ఉండటంతో సీసీఐకి రైతులు పత్తిని అమ్మడం లేదు.అంతర్జాతీయ మార్కెట్‌లో జరిగిన మార్పుల కారణంగా విపణిలో పత్తికి మెల్లగా డిమాండ్ పెరగడం, మరో వైపు బేళ్లు, గింజలు తదితర వాటి ధర పెరగడం వల్ల పతి ధర పెరిగిందని వ్యాపారులు అంటున్నారు. గతేడాది ఇలాగే డిమాండ్ పెరిగిపోవడంతో పోటీ పడి కొనుగోలు చేసారు. ఇదే పత్తికి ఇతర మార్కెట్లలో రూ.5వేలకు పైగా ఉంది. ఇక్కడ ఎక్కువ పెరుగుదల ఉండకుండా వ్యాపారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పత్తి ధర పెరగడం పట్ల రైతుల్లో సంతోషం వ్యక్తం చేస్తున్నా.. ఇప్పటికే అనేక మంది తమ దగ్గర ఉన్న పత్తిని అమ్మేశారు. మార్కెట్‌కు ఉత్పత్తి రాక తగ్గడంతో జిల్లాలోని మార్కెట్ యార్డులలో పత్తి ధర పెరుగుతోంది. తేమ ఎక్కువగా ఉందనే కారణంతో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలో తేమ శాతం 8కి మించి ఉంటే కిలో చొప్పున కోత విధించారు. నిల్వలు ఉన్నరైతులు పత్తిని అమ్మేందుకు ఎక్కువ మొత్తంలో తీసుకొస్తున్నారు.

గ్రామాల్లో ప్రజా చైతన్యంతోనే పారిశుద్ధ్యం

పల్లెల్లో శ్రమదానాలతో పాటు పారిశుద్ధ్య పనులు

ప్రజల భాగస్వామ్యంతో మారుతున్న పల్లెలు: ఎర్రబెల్లి

వరంగల్,డిసెంబర్18ఆర్ఎన్ఎ): పంచాయితీల్లో పచ్చదనం పారిశుద్ధ్యం కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలన్న లక్ష్యం మేరకు ముందుకు సాగుతున్నామని పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా కార్యక్రమం మొదలయ్యిందని, ఇప్పటికే ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాలతో గ్రామల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టామని అన్నారు. దీంతో పల్లెల్లో పరిశుద్యానికి ప్రాధాన్యం రాబోతుందన్నారు. ప్రజలు కూడా పెద్ద ఎత్తున ఇందుకు సమకారం అందిస్తే అంటురోగాల ముప్పు తొలగిపోగలదని అన్నారు. పారిశుధ్యం, పచ్చదనం, తాగునీరు అందరి హక్కుగా ఉండాలని ముఖ్యమంత్రి సంకల్పం అన్నారు. అందుకు అనుగుణంగానే కార్యక్రమాలు సాగుతున్నాయని మంత్రి చెప్పారు. ప్రతీ పల్లె పచ్చగా ఉండేందుకు ప్రణాళిక సిద్దం చేసి అందుకు అనుగుణంగా కార్యక్రమాలు చేపట్టమాని ఆర్ఎన్ఎతో ప్రత్యేకంగా తెలిపారు. ప్రతీ పల్లె పచ్చగా పారిశుధ్య లోపం లేకుండా ఉండాలని అందరికీ కనీస మౌలిక సదుపాయాలు అందాలని ప్రభుత్వ ఆలోచన త్వరలో కార్యరూపం దాల్చనుందన్నారు. ఇందుకు గానూ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

గ్రామసర్పంచ్‌లకు మార్గనిర్దేశనం చేశారు. దీంతో గ్రామాల్లో శ్రమదానాలు చేపట్టారు. కొత్త పాత పంచాయతీల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. మంత్రి ఆదేశాలు రావడంతో పల్లెల్లో శ్రమదానాలకు యువత ముందుకు వచ్చింది. పలు గ్రామాల్లో అధికారులు కూడా ఇందులో పాల్గొంటున్నారు. ఇక నుంచి పచ్చగా ఉండాలని పారిశుధ్యం మెరుగుపడేలా అధికారులు ప్రత్యేక కృషి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేస్తున్నట్లు వెల్లడించారు. నిత్యం పారిశుధ్యం పనులు చేసే కార్మికులు ఏనాటి నుండో చాలీచాలని జీతాలతో గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న వారి జీవితాల్లో మార్పులు తీసుకు రావడంతో పాటు వారి వేతనాలు పెంచే కార్యక్రమం చేపట్టింది. గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యమివ్వాలనే ఉద్దేశంతో పారిశుధ్య కార్మికులను ప్రతీ గ్రామపంచాయతీలో ఉండాలని నిర్ణయించారు. దీంతో జిల్లాలో కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు కూడా పారిశుధ్యకార్మికులను నియమించుకునే అవకాశాలున్నాయి. జిల్లాలో ఇప్పటికే మేజర్ గ్రామపంచాయతీల్లో 900మందికి పైగా పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు.

వీరు కేవలం మేజర్ గ్రామ పంచాయతీలో ఉండగా, తాజాగా నియమించే పారిశుధ్య కార్మికులు ఇక నుంచి అన్ని గ్రామ పంచాయతీల్లో ఉండనున్నారు. అన్ని పంచాయతీల్లో పారిశుధ్య కార్మికులు ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. ఇందుకు అవసరమైన నిధులు కేటాయించాలని ప్రభుత్వం ఇటీవల తాజాగా నిర్ణయం తీసుకుంది. ప్రత్యేక అధికారులకు ఈ బాధ్యతలను అప్పగించనున్నారు. గ్రామాల్లో ప్రత్యేక అధికారులే సుప్రీంగా వారికి నిర్ణయాధికారాలు ఇవ్వనున్నారు. ప్రతీ పల్లె చక్కటి వాతావరణంలో ఉండాలని, తాగునీరు, పచ్చదనం, పారిశుధ్యం అందరి హక్కుగా ఉండాలని నిర్ణయించారు. గ్రామాల్లో పారిశుధ్యం పనులు మెరుగు పడేందుకు పారిశుధ్య కార్మికులను నియమించేం దుకు ప్రభుత్వం కార్యాచరణ చేసింది. ఇందుకోసం వారి వేతనాలు కనీసం రూ.8500 ఉండాలని నిర్ణయించారు. జీపీల్లో పని చేసే కార్మికుడికి ఈ వేతనం వర్తింప జేయాలని ఆదేశాలు కూడా అధికారులకు అందాయి. వీరితో పాటు కొత్త కార్యదర్శులను నియమించనున్నారు. మిగతా సిబ్బందిని త్వరలో నియమించనున్నారు. గ్రామంలో మొక్కలు పెంచేలా గ్రామస్తులను అవగాహన కల్పించాలని, ఇందుకు ప్రత్యేకాధికారులు చర్యలు తీసుకునేలా ఏర్పాట్లు చేయాలని ఇచ్చిన సూచన ఫలితాలు ఇస్తోందని అన్నారు.

భూగర్భ జలాలను కాపాడుకోవాలి

పెరిగిన జలాలను పొదుపుగా వాడుకోవాలి

హైదరాబాద్,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): మొన్నటి వర్షాలతో తెలంగాణతో పాటు, ఎపిలోనూ విపరీతంగా వర్షాలు కురవడంతో పాటు భూగర్భజల మట్టం కూడా భారీగా పెరిగింది. దీంతో అన్నదాతలు యాసంగి పంటలకు సిద్ధం అవుతున్నారు. ఉన్ననీటిని సద్వినియోగం చేసుకునేలా పంటలు వేసేందుకు సన్నద్ధం అవుతున్నారు. యాసంగి పంటలకు నీటి విడుదలకు సంబంధించి ఆయా జిల్లాల్లో మంత్రులు సమీక్షించి కార్యాచరణ సిద్ధం చేశారు. ఈ దశలో భూగర్భ జలాలు అడుగంటి పోకుండా ఉన్ననీటిని పొదుపుగా వాడాలని కూడా హెచ్చరికలు చేశారు. తెలంగాణలో 24 గంటల కరెంట్ కారణంగా రైతులు గతంలో వాడిని మోటర్ స్టార్టర్లనే వాడుతున్నారు. ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించాలని అన్నా దానిపై రైతులు ముందుకు రావడం లేదు. ఉచిత నిరంతర విద్యుత్ అందించి మూడేళ్లు కావస్తున్న సందర్భంగా వీటిని కూడా తొలగించాల్సి ఉందన్నారు. రైతుల సంక్షేమానికి సబ్సిడీపై ముందస్తుగా విత్తనాలు, ఎరువులు పంపిణీ చేస్తున్నామన్నారు. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న రైతుల భూసమస్యలు పరిష్కరించేం దుకు భూరికార్డుల ప్రక్షాళనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. సబ్సిడీపై స్ప్రింకర్లు, డ్రిప్, పాలీహౌస్‌ల నిర్మాణానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టిందన్నారు. గ్రామాల్లో ఆటోమేటిక్ స్టార్టర్ల తొలగింపుపై ప్రచారం చేసారు. రైతులను పలకరిస్తూ 24 కరెంట్‌పై ప్రచారం చేసారు. గతంలో వచ్చిపోయే కరెంట్ కోసం రైతులంతా ఆటోమేటిక్ స్టార్టర్లు కొనుక్కున్నారు.. ప్రస్తుతం సీఎం కేసీఆర్ రైతాంగానికి ఉచితంగా 24 గంటల కరెంట్‌ను ఇస్తున్నారు. గఇప్పుడు నాణ్యమైన కరెంట్ వస్తున్నందన ఇక ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగిద్దాం. భూగర్భ జలాలు కాపాడుకుందాం అన్న నినాదాలతో సాగుతున్నారు. జిల్లాలోని రైతు సమన్వయ సమితి సభ్యులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు, మహిళలతో ఆటోమేటిక్ స్టార్టర్ల తొలగింపుపై అవగాహన సదస్సులు నిర్వహించారు. దీంతో రైతులకు కావాల్సినంత కరెంట్ ఇస్తున్నందున ఇక స్టార్టర్లను కూడా తొలగించి సహకరించాలన్నారు. ఆటోమేటిక్ స్టార్టర్ల వాడకం వల్ల అవసరానికి మించి నీటిని తోడేస్తూ భూగర్భజలాలు అడుగంటడమే గాకుండా కరెంట్ వృధా కానుందని పలువురు హెచ్చరించారు. రాష్ట్రం ఏర్పడక ముందు లోపోల్టేజీ సమస్యతో కరెంట్ మోటర్లు, స్టార్టర్లు కాలిపోయేవన్నారు. రైతులందరి మేలు కోసం ఆటోమేటిక్ స్టార్టర్లు తొలగించే కార్యక్రమానికి అందరం సమష్టిగా కృషి చేద్దామన్నారు. ఇందుకోసం సబ్‌స్టేషన్, ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలోని రైతులతో కమిటీలు వేసి ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగిద్దామని రైతులకు సూచించారు. నీటిని పొదుపుగా వాడుకొని పంటలు పరిరక్షించుకుందామన్నారు. రాష్ట్రం ఏర్పాటైన తర్వాత రైతులకు 24 గంటలపాటు వ్యవసాయానికి త్రీఫేజు విద్యుత్‌ను అందిస్తున్నామని చెప్పారు. ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించడం వల్ల భూగర్భ జలాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులందరిపైనా ఉందన్నారు. ఆటోమేటిక్ స్టార్టర్లను స్వచ్ఛందంగా తొలగించి రాష్ట్రానికే మన జిల్లా ఆదర్శమని నిరూపించాలన్నారు. గత ప్రభుత్వాలు ఐటీ కంపెనీలకు నాణ్యమైన కరెంట్ ఇచ్చి రైతులకు మాత్రం లోవోల్టేజీతో కూడిన కరెంట్‌ను ఇచ్చేవారన్నారు. సీఎం కేసీఆర్ నాణ్యమైన కరెంట్‌ను అందిస్తున్నారన్నారు. ప్రస్తుతం 24 గంటలు కరెంట్ సరఫరా అవుతున్నందున అవసరం ఉన్నా, లేకున్నా ఆటోమేటిక్ స్టార్టర్లను వినియోగించడం వల్ల భూగర్భజలాలు తగ్గుతాయన్నారు. ఎండాకాలంలో వరి పంటలు పొట్టకు వచ్చే సమయంలో నీటి కొరత వచ్చి పంటలు ఎండి పోయే ప్రమాదం ఉదన్నారు. వరి పంటకు మడిలో ఎంత నీరు అవసరం ఉందో అంతే నీరు నిల్వ ఉంచి నీటిని పొదుపు చేస్తూ పంట దిగుబడులు పెంచుకోవాలన్నారు. తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండించే నూతన మెలకువలు రైతులు తెలుసుకోవాలన్నారు. ఆటోమేటిక్ స్టార్టర్ల తొలగింపు వల్ల విద్యుత్ ట్రిప్ అవుతుందన్న అనుమానాలు కొందరు వ్యక్తం చేయగా, అలాంటి అనుమానాలు అవసరం లేదన్నారు. రెప్పపాటు కరెంట్ కూడా పోదన్నారు.

రామప్పను సందర్శించిన ఎమ్మెల్సీ పోచంపల్లి

ములుగుడిసెంబర్1 : జిల్లాలోని వెంకటాపురం మండలం పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని శుక్రవారం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ముందుగా రామలింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం రాంప్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు ,తూర్పు ముఖ ద్వారం ఆర్చి నిర్మాణ పనులను, వర్షాలకు తెగిన రోడ్డుకు చేసిన తాత్కాలిక మరమ్మతులను దేవాలయం వెనకవైపు కాలువ మీద ఇటీవల నిర్మించిన బ్రిడ్జిని పరిశీలించారు. చెరువు దగ్గరికి వెళ్లి చెరువు కట్ట రోడ్డుని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రామప్పలో శిల్ప కళాశాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.

సాగునీటి సక్రమ వినియోగం

ప్రాజెక్టుల కింద విడుదలకు అంచనా

సంగారెడ్డి,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): యాసంగి సాగుకు ప్రాజెక్టుల నుంచి నీరందించేందుకు ఉన్ననీటిని పంపిణీకి అధికారులు కసరత్తు చేస్తున్నారు. సాధ్యమైనంత ఎక్కువ ఎకరాలకు నీరందించాలని మంత్రి సూచించడంతో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకుని ఆ మేరకు సాగునీటిని విడుదల చేయాలని ఆదేశించారు. ఈ యాసంగిలో సింగూరు ప్రాజెక్టు, ఘణపురం ఆయకట్టు కింద సాగునీరందించే ఏర్పాట్లు చేస్తున్నారు. యాసంగిలో జలవనరుల నుంచి సాధ్యమైనంత ఎక్కువ ఎకరాలకు సాగునీరందించాలని ప్రయత్నిస్తున్నామని అన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తామని సూచించారు. సాగుకు నీరందించే విషయంలో వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసేలా చూస్తున్నారు. ప్రణాళిక బద్ధంగా నీటి విడుదల ఉండాలని ఆదేశించారు. నల్లవాగు ప్రాజెక్టు ఆధునీకరణకు ఇటీవలే ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఆధునీకరణ చేపట్టాల్సి ఉండగా ప్రాజెక్టు నుంచి సాగునీటి విడుదలపై రైతుల నుంచి భిన్నాభిప్రాయాలు అభిప్రాయాలు వెల్లడవుతున్నాయి. కొందరు రైతులు క్రాప్ హాలిడే ప్రకటించి పనులు చేపట్టాలని, మరికొందరు పంటలకు నీరివ్వాలని కోరుతున్నారు. ఈ క్రమంలో రైతులకు ఇబ్బంది లేకుండా వారి అభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు.

ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

ఉద్యోగులకు కేంద్రమంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ పిలుపు

ఆత్మ నిర్భర్ భారత్ సాధనకు ఆత్మనిర్భర్ శక్తికి రూపకల్పన

హైదరాబాద్, డిసెంబర్ 18: ఆత్మ నిర్భర్ భారత్ నిర్మాణం కోసం ఇంధన రంగంలో స్పష్టమైన వ్యూహంతో పనిచేస్తున్నామని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి శ్రీ ధర్మేందర్ ప్రధాన్ అన్నారు. దీనిలో భాగంగా ఆత్మ నిర్భర్ శక్తికి రూపకల్పన చేస్తున్నామని ఆయన తెలిపారు. అసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా ట అసోచమ్) 2020 వ్యవస్థాపక వారోత్సవాలలో భాగంగా ' భారతదేశ అభివృద్ధిలో ఇంధన రంగ పాత్ర' అనే అంశంపై ఈ రోజు మంత్రి ప్రసంగించారు. ఆత్మ నిర్భర్ భారత్ నిర్మాణం కోసం ఇంధన రంగాన్ని బలోపేతం చేయడానికి తీసుకుంటున్న చర్యల్లో ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల ఉద్యోగులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపు ఇచ్చారు. ఇంధన కొరత లేకుండా చూసి ప్రతి ఒక్కరి ఇంధన అవసరాలను తీర్చడానిక

ఆన్‌లైన్ మోసాలను పట్టించుకోరా?

హైదరాబాద్,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): ఇప్పటికే ఆన్‌లైన్ మోసాలు అధికంగా జరుగుతున్న తరుణంలో నగదురహితం వల్ల ప్రమాదాలే ఎక్కువని ఇటీవలి సంఘటనలే రుజువు చేస్తున్నాయి.

ఆన్‌లైనప్ వ్యవహారాలతో చాలామంది మోసపోతున్నారు. టెక్నాలజీని దుర్వినియోగం చేసి నైజీరియన్లు మోసం చేస్తున్నారు. నగదు రహితానికి స్వస్తి పలికి చిల్లర నోట్లు ఎక్కువగా తెచ్చి, రూ.500 నోటుకు మించి పెద్ద నోటు లేకుండా చేయాలన్న పలువురి సూచనలు పట్టించుకోవడం లేదు. నిరక్షరాసులు ఎక్కువగా ఉన్న దశలో నగదురహితం సాధ్యమా ఆలోచన చేయాలన్నారు. నగదు రహిత లావాదేవీలను చిన్న వారి దగ్గరి నుంచి పెద్ద వారి వరకు జరపాలని ఒక పక్క ప్రోత్సహిస్తూ అందుకు తగ్గ పరిస్థితులు కల్పించడం లేదన్నారు.

మరణించిన జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సాయం

వనపర్తి,డిసెబర్18(ఆర్ఎన్ఎ): బీమాతో జర్నలిస్టులకు భరోసా లభిస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. జిల్లాలోని కొత్తకోటలో మరణించిన వీడియో జర్నలిస్ట్ కుటుంబానికి రూ.5లక్షల చెక్కును మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జర్నలిస్టులకు అండగా నిలిచింది కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు. గతంలో జర్నలిస్టులు మరణిస్తే పట్టించుకున్న పాలకులు లేరు. తెలంగాణ ప్రభుత్వంలో ప్రెస్ అకాడమీతో పాటు, కార్మిక విభాగం కింద బీమా చేయించి వారి కుటుంబాలకు అండగా నిలిచిందన్నారు. కరోనా విపత్తులో వైరస్ బారిన పడిన ప్రతి జర్నలిస్టుకు రూ.20 వేలు అందించా మని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన కొత్తకోట మండలం పాలెం గ్రామానికి చెందిన జై కిసాన్ ఛానల్ కెమెరామెన్ సూర్యానారాయణ చారి సతీమణి భాగ్యలక్ష్మికి తెలంగాణ రాష్ట్ర సమితి కార్మిక విభాగం తరపున రూ.5 లక్షల బీమా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ కేవీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ దయ్యాల దాసు, జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, గట్టు యాదవ్, శ్రీధర్, కొల్ల వెంకటేష్, టీఆర్ఎస్‌వీ ఆటో యునియన్ అధ్యక్షుడు అశోక్ పాల్గొన్నారు.

క్రైస్తవులకు క్రిస్మస్ కానుకుల అందచేత

వనపర్తి,డిసెబర్18(ఆర్ఎన్ఎ): క్రిస్మస్ పండుగ సందర్భంగా జిల్లా కేంద్రం ఇందిరా కాలనీలోని బెస్తస్తా చర్చిలో క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలను మంత్రి నిరంజన్ రెడ్డి, కలెక్టర్ యాస్మిన్ బాషాతో కలిసి అందించారు.చర్చ్ ఆవరణలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. చర్చి నిర్మాణానికి, సమాధికి నావంతుసహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. మానవుని ఉనికి ఉన్నంత వరకు సమూహంగా జీవించాలని ఒకరి విశ్వాసాలు ఒకరు గౌరవించుకోవాలన్నారు. మానవత్వం, పరస్పర సహకారం అందించాలని సూచించారు సుఖసంతోషాలతో అందరూ ఉండాలని అకాక్షిస్తూ ముందస్తు శు భాకాంక్షలు తెలియజేశారు.

క్రిస్మస్ కానుకలు అందచేసిన పుట్టా మధుకర్

పెద్దపల్లి,డిసెబర్18(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలోని సకల కులాలు, మతాల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో ఆయన ప్రభుత్వం తరఫున క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం పండగలు సంతోషంగా జరుపుకునేందుకు పాటుపడుతుందన్నారు. హిందువుల బతుకమ్మ, దసరా పండుగలతో పాటుగా ముస్లిం సోదరుల రంజాన్, క్రైస్తవ సోదరుల క్రిస్మస్ పండగలను అధికారికంగా నిర్వహిస్తూ దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ సహకారంతో ఈ ఏడు నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న క్రైస్తవ సోదరులకు మరో ఐదు వందల గిఫ్ట్ ప్యాక్ లు అదనంగా వచ్చాయన్నారు. ఎవరికి ఎలాంటి కొదవ ఉండకుండా ఉ ండేందుకే అధికంగా గిఫ్ట్ ప్యాకెట్లు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మంథని ఎంపీపీ కొండా శంకర్, జెడ్పీటీసీ తగరం సుమలత శంకర్ లాల్, పిఎసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంభట్ల సంతోషి, మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్, మంథని పట్టణ టీఆర్ఎస్ అధ్యక్షుడు బత్తుల సత్యనారాయణ, పాల్గొన్నారు.

వ్యవసాయ చట్టాలతో లాభమే తప్ప నష్టం లేదు

-కేంద్రమంత్రి సంజీవ్ కుమార్ బల్యాన్

నల్లగొండ,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): కేంద్ర ప్రభుత్వం ఆత్మ నిర్భర్ భారత్ పథకంలో వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసిందని కేంద్ర మంత్రి సంజీవ్ కుమార్ బల్యాన్ అన్నారు. వ్యవసాయ అభివృద్ధికి లక్ష కోట్ల రూపాయలు ప్రధాని మోడీ కేటాయించారన్నారు. భారత దేశంలో రైతులు అందరూ సంతోషంగా ఉన్నారన్న సజీవ్ కుమార్ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం కేంద్ర పథకానికి అండగా లేదన్నారు. కేంద్రం ప్రకృతి విపత్తుల కోసం కేంద్ర పసల్ బీమా పథకం తెచ్చిందని చెప్పారు. పత్తి రైతులకు మేలు చేసే మద్దతు ధర రూ.5,500 గా నిర్ణయించిందన్నారు. రైతులు నూతన చట్టాల ద్వారా అధిక ధరలకు వారి పంటను అమ్ముకోవచ్చన్నారు. కేంద్రం ఇచ్చే నిధులను తెలంగాణ ప్రభుత్వం దారి మళ్లీనీచి వేరే పథకాలకు కేటాయిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత చట్టాల తో రైతుల ఆత్మహత్యలు పెరిగాయి తప్ప ఆగలేదన్నారు. పసల్ భీమా పథకాన్ని తెలంగాణ ప్రభుత్వనీ అమలు చేయక పోవడం వల్ల రైతులకు నష్టాలు వచ్చాయన్నారు. ఈ మూడు చట్టాలు కూడా రైతులకు లాభాన్ని తెచ్చేవి తప్ప నష్టాలు ఉండవన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మంచి నాయకత్వనీ అవసరం ఉందని, అది బీజేపీతోనే సాధ్యమన్నారు. కరోనా సమయంలో ప్రధాని మోడీ 20 లక్షల కోట్ల రూపాయలు కేటాయించిన విషయం గుర్తు ఉంచుకోవాలని తెలపారు. నాగార్జున సాగర్ ఉప ఎన్నికల్లో బీజేపీ గెలిపించే అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో అబివృద్ధి చేయడానికి బీజేపీ అవసరం చాలా ఉందన్నారు.

సంస్థాగతంగా బలోపేతంపై బిజెపి దృష్టి

పలు మోర్చాలకు నేతల నియామకం

హైదరాబాద్,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో బీజేపీ సంస్థాగతంగా బలపడేందుకు సిద్ధమవుతోంది. దుబ్బాక ఉప ఎన్నికలో బీజేపీ గెలిచి టీఆర్ఎస్‌కు షాకిచ్చింది. అదే ఊపుతో గ్రేటర్‌లో కూడా ఆ పార్టీ సత్త చాటింది. దీంతో టీఆర్ఎస్‌కు తామే ప్రత్యామ్నాయమని బీజేపీ నేతలు నిరూపించారు. ఈ నేపథ్యంలోనే అన్ని వర్గాల్లో బీజేపీ చొచ్చుకుపోయేందుకు నిర్మాణాలను పటిష్టం చేసుకునేందుకు దృష్టి సారించింది. అంతేకాకుండా తెలంగాణలో బీజేపీ ఆపరేషన్ ఆకర్షకు మరింత పదను పెడుతోంది. మరీ ముఖ్యంగా కాంగ్రెస్, టీఆర్ఎస్ బీజేపీ టా÷-గ్గ÷ట్ చేస్తూ పావులు కదుపుతోంది. అందుకోసం బీజేపీ మోర్చాలకు ఇన్‌ఛార్జ్‌లను ఆ పార్టీ నేత బండి సంజయ్ నియమించారు. బీజేపీ యువమోర్చా ఇన్‌ఛార్జ్‌గా దుగ్యాల ప్రదీప్‌ను ఎన్నుకున్నారు. కిసాన్ మోర్చా ఇన్‌ఛార్జ్‌గా ప్రేమేందర్‌రెడ్డిని, ఎస్టీ మోర్చా ఇన్‌ఛార్జ్‌గా బంగారు శృతిని ఎన్నుకున్నారు. అంతేకాకుండా మహిళా మోర్చా ఇన్‌ఛార్జ్‌గా రాంచంద్రారెడ్డి, ఎస్సీ మోర్చా ఇన్‌ఛార్జ్‌గా మనోహర్‌రెడ్డి, బీసీ మోర్చా ఇన్‌ఛార్జ్‌గా యెండల లక్ష్మీనారాయణ, మైనారిటీ మోర్చా ఇన్‌ఛార్జ్‌గా ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌ను నియమించారు. గ్రేటర్ ఎన్నికల్లో విజయపరంపర కొనసాగించిన భారతీయ జనతాపార్టీ వైపు ఇతర పార్టీలకు చెందిన అనేకమంది నేతలు ఆకర్షితులవుతున్నారు. వచ్చే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధమవుతున్న బీజేపీ.. ఆయా పార్టీల్లో అసంతృప్తిగా ఉన్న నేతలను తమవైపు తిప్పుకునేందుకు పావులు కదుపుతోంది. ముఖ్యంగా కొందరు కాంగ్రెస్ నేతలతోపాటు అధికార టీఆర్ఎస్‌కు చెందిన నేతలతో కూడా చర్చలు మొదలు పెట్టింది.

భాగ్యలక్ష్మి ఆలయాన్ని దర్శించుకున్న బండి

మేయర్ ఎన్నికలో ఎందుకు ఆలస్యం అని ప్రశ్న

హైదరాబాద్ అభివృద్ధికి సహకరిస్తామని హామీ

కార్పోరేటర్లతో అభివృద్ధికి పాటుపడతామని ప్రమాణం

ఒక్క కార్పోరేటర్‌ను కెలికినా..వందమంది ఎమ్మెల్యేలను కెలుకుతామని హెచ్చరిక

హైదరాబాద్,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): టిఆర్ఎస్,ఎంఐఎం విముక్త హైదరాబాద్ కోసం కృషి చేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికలలో అత్యధిక సీట్లలో విజయం సాధించిన సందర్భంగా.. గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌తో కలిసి ఆయన చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. వీరితో పాటు కొత్తగా ఎన్నికైన 48 మంది కార్పొరేటర్లు కూడా అమ్మవారిని దర్శించుకున్నారు. ఆ తర్వాత అమ్మవారి సమక్షంలో పార్టీ అధికార ప్రతినిధి రాకేష్ రెడ్డి.. బీజేపీ కార్పొరేటర్లతో ప్రమాణం చేయించారు. ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూనే అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తామని నూతన కార్పొరేటర్లు ప్రమాణం చేశారు. జీహెచ్ఎంసీలోలో అభివృద్ధి పనులకు తమ పార్టీ సహకరిస్తుందని స్పష్టం చేశారు. సీఎం వైఖరి వల్లే హైదరాబాద్‌లో అభివృద్ధి జరగటం లేదన్నారు. భాజపాకు మేయర్ పీఠం దక్కనప్పటికీ హైదరాబాద్ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఒక వర్గం కోసం మెజార్టీ ప్రజలను అధికార పార్టీ అవమానిస్తోందని ఆరోపించారు. హైదరాబాద్‌ను ఎంఐఎం నుంచి విముక్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. పాతబస్తీలో ఎందుకు అభివృద్ధి జరగటంలేదో ప్రజలు ఆలోచించుకోవాలని బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటామని బండి సంజయ్ ఎన్నికలకు ముందు అన్నారు. అమ్మవారి దయతో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో విజయం సాధించామన్న ఆయన.. నూతన కార్పొరేటర్లతో కలిసి శుక్రవారం అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. భాగ్యలక్ష్మి అమ్మవారి పేరు వల్లే హైదరాబాద్‌కు భాగ్యనగరమని పేరొచ్చిందని ఆయన అన్నారు. భాగ్యనగరాన్ని అభివృద్ధి చేసే అవకాశం ప్రజలు బీజేపీకి ఇచ్చారని అంటూ, ఇంతకాంల పాతబస్తీ ఎందుకు అభివృద్ధి చెందలేదో ప్రజలు ఆలోచించాలన్నారు. పాతబస్తా బీజేపీ అడ్డా.. అభివృద్ధి చేసి చూపుతాం. బీజేపీ ఏ మతానికి వ్యతిరేకం కాదు. తొందర తొందరగా జీహెచ్ఎంసీ ఎన్నికలు నిర్వహించిన కేసీఆర్.. మరి మేయర్ ఎన్నిక ఎందుకు నిర్వహించడం లేదో చెప్పాలన్నారు. కార్పొరేటర్ల కొనుగోలుకు టీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని, అయితే మా ఒక్క కార్పొరేటర్‌ను కెలికితే.. మేం వంద మంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కెలుకుతామని హెచ్చరించారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారు. ఇప్పటికైనా టీఆర్ఎస్ గుణపాఠం నేర్చుకోవాలి. బీజేపీ కార్పొరేటర్లతో కలిసి వరదసాయం కోసం పోరాటం చేస్తాం. కేసీఆర్ పొర్లుదండాలు పెట్టినా జైలుకెళ్లడం మాత్రం ఖాయం. సీఎం అనాలోచిత నిర్ణయాల వల్ల రిజిస్ట్రేషన్ వ్యవస్థ నాశనం అయిందని బం డి ఆరోపించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి ఆలయంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. జై శ్రీరాం నినాదాలతో ఆ ప్రాంతం మారుమోగి పోయింది. భాజపా నేతల పర్యటన సందర్భంగా చార్మినార్ వద్ద పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

కొత్త వ్యవసాయ చట్టాలను రద్దు చేయాల్సిందే

రైతు సమస్యలపై దృష్టి సారించాలన్న షబ్బీర్

నిజామాబాద్,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను వెంటనే రద్దు చేయాలని మాజీమంత్రి , కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు. రైతులు చేస్తున్న పోరాటానికి సంఘీ భావం ప్రకటించిన కాంగ్రెస్ వారికి మద్దతుగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం తీసుకువచ్చిన చట్టాలు కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాచేలా ఉన్నాయన్నారు.

రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కేటాయించేలా చట్టాలను రూపొందించాలని సూచించారు.

తెలంగాణలో రైతులు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోని దుస్థితిలో పాలకులు ఉన్నారని అన్నారు.

ప్రైవేటు అప్పుల బారినపడి దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులకు మొదటి ప్రాధాన్యం ఇచ్చి దీర్ఘకాలిక రుణాలు అందించాలని కోరారు.

రుణమాఫీని పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలని అన్నారు. తెలంగాణలో వ్యవసాయ అత్యవసర పరిస్థితిని ప్రకటించి, అవసరం ఉన్న ప్రతి రైతుకు బ్యాంకుల ద్వారా దీర్ఘకాలిక రుణాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. రైతులు రూ.లక్షలు పెట్టుబడులు పెట్టి, ప్రైవేటు అప్పులపాలై అధికవడ్డీలు చెల్లించలేక, ఆత్మాభిమానం చంపుకోలేక గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలతో వ్యవసాయరంగం కోలుకోలేని విధంగా దెబ్బతిందన్నారు.ఇదిలావుంటే తెలంగాణ ఏర్పడి ఆరేళ్లు దాటినా నిజాం షుగర్స్ తెరవకపోవడం దారుణమని అన్నారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ దీనిని పట్టించుకోవడం లేదన్నారు. నిజాం షుగర్స్‌పై ప్రభుత్వం నిర్ణయం తీసుకునేలా ఉమ్మడిగా పోరాడాలని అన్నారు. వంద రోజుల్లో పరిశ్రమను స్వాధీనం చేసుకుంటా మని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండు చేశారు. ఇక్కడి రైతులు, కార్మికుల ప్రయోజనాలను గుర్తించి పరిశ్రమను తెరిపించేలా చేయాలన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

జగిత్యాలడిసెంబర్18 : పేదింటి ఆడపిల్లల పెండ్లిళ్లు భారం కావొద్దనే ఉద్దేశంతో టీఆర్ఎస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశ పెట్టిందని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. జిల్లాలోని పెగడపల్లి మండలానికి చెందిన లబ్ధిదారులకు ఆయన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..పేదల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి వారికి అండగా ఉంటున్నామన్నారు. కార్యక్రమంలో పెద్దపెల్లి పార్లమెంట్ సభ్యులు వెంకటేష్ నేత తదితరులు పాల్గొన్నారు.

హక్కు పత్రాల కోసం గిరిజనుల ఎదురుచూపు

సమస్యల పరిష్కారం కాకపోవడంపై సర్వత్రా ఆందోళన

ఖమ్మం,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): హక్కు పత్రాల కోసం ఆదివాసీలంతా ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోకపోవడం దారుణ. పోడు భూములకు పట్టాల కోసం గత కొన్నాళ్లుగా వారు అదేపనిగా పోరాడుతున్నా పాలకు పట్టించుకోవడం లేదు. సిఎం స్వయంగా సమస్యను పరిష్కరిస్తామని హామీ కూడా ఇచ్చారు. ఇకపోతే అటవీ అధికారులను రాకుండా అడ్డుకోండని విప్ రేగా కాంతారావు ఇటీవల చేసిన ప్రకటన పెద్ద దుమారమే రేపింది. మరోవైపు ఆరేల్లుగా పోడు తదితర సమస్యలను పక్కన పెట్టడంపై ఇదేనా ఎస్టీలపై చూపే ఆదరణ అని ఆదివాసీ సంక్షేమపరిషత్ నేతలు విమర్శించారు. తరతరాలుగా అడవుల్లో నివసిస్తున్న ఆదివాసీలకు దానిపైన హక్కులను కల్పించేందుకు అటవీహక్కుల చట్టం-2006 చేశారు. దీన్ని 2008 నుంచి అమలు చేస్తున్నారు. వ్యక్తిగత, సామాజిక హక్కుపత్రాల కింద భూములను లబ్ధిదారులను గుర్తించి పట్టాలు జారీచేశారు. సర్వే చేసి పట్టాలు రావాల్సిన వారు 10వేల మందికి పైగానే ఉంటారని ఆదివాసీ సంఘాలనేతలు చెబుతున్నారు. హక్కు పత్రాలు అందుకున్న వారి పేర్లను రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతోంది. సంబంధీకులకు హక్కుపత్రాలు ఇచ్చినా రికార్డుల్లో పహనీలు ధ్రువీకరించని కారణంగా బ్యాంకు రుణాలు అందని పరిస్థితి నెలకొంది. పంటలు నష్టపోయి నప్పుడు కూడా వారికి పరిహారం అందకుండా పోతోంది. దీంతో హక్కుపత్రాలు పొందిన వారిలో సగంమంది రుణాలు అందక పంట సాగుకోసం ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఈవిషయమై పలుమార్లు అధికారులకు వివరించామని, అయినా స్పందించకపోతే ఎలా అన్నారు. సమస్యలను పరిష్కరిస్తామని హామీఇచ్చినా పట్టించుకోలేదన్నారు. ఆదివాసీల సమస్యల పరిష్కరించే ఉద్దేశం ప్రభుత్వానికి కనిపించడంలేదు. ఐటీడీఏ పీవో పాటు ఆర్డీవో, అటవీహక్కుల పత్రాల జారీకి సంబంధించిన విభాగాధికారి పోస్టులను ఇప్పటివరకు భర్తీచేయలేదు. అధికారులు లేక సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో కూడా తెలియడంలేదు. వెంటనే ఆయా ఖాళీపోస్టులను భర్తీచేసి హక్కుపత్రాలు లేనివారికి వాటిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. పత్రాలు ఉన్న ప్రతిఒక్కరికి కంప్యూటర్ పహనీ అందేలా చర్యలు తీసుకుని పంట రుణాలు ఇప్పించాలన్నారు. తెరాస ప్రభుత్వం గిరిజనుల సంక్షేమాన్ని విస్మరించిందని, గిరిజన గూడేల్లో కనీస సౌకర్యాలు కల్పించని దుస్థితి నెలకొందని సీపీఎం ఎమ్మెల్యే సున్నం రాజయ్య అన్నారు. గిరిజనులు ఏళ్లుగా సాగు చేసుకున్న భూములకు పట్టాలు ఇవ్వలేకపోవడంతో రుణాలు పొందలేని పరిస్థితి ఉందన్నారు. తాగునీరు, మురుగుకాల్వలు వంటి కనీస వసతులు, విద్య, వైద్యం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు.

ఇసుక అక్రమరవాణాతో కార్మికులకు నష్టం

పనులు దొరక్క ఆందోళన: సిఐటియు

విజయవాడ,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): ఇసుక దొరక్క పనులు లేక భవన నిర్మాణ కార్మికులు ఆందోళన చెందుతుంటే కొందరు ఇసుక ర్యాంపులు ఏర్పాటు చేసుకుని అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారని సీఐటీయూ నేతలు అన్నారు. కార్మికులు కుటుంబాల పోషణ భారమై అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మరికొంత మంది వలసలు పోతున్నారన్నా రన్నారు. అడ్డాల ఏర్పాటు, ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించాల్సిన కార్మిక శాఖ అధికారులు చోద్యం చేస్తున్నారని విమర్శించారు. ఇసుక పాలసీపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సంక్షేమ బోర్డు ద్వారా కార్మికు లకు గుర్తింపు కార్డులివ్వాల ని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. భవననిర్మాణ రంగం కార్మికుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సెస్ ద్వారా సంక్షేమ బోర్డులో ఉన్న నిధులు కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయకుండా ఇతర రంగాలకు మళ్లిం చడం సరికాదన్నారు. ఈ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతించొద్దన్నారు. సిమెంట్, ఐరన్, రంగులు, ఇతర ముడి సరుకుల ధరలు నియంత్రించి వాటిని ప్రభుత్వ మే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం లో 20 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు 18 రకాల విభాగాల్లో పని చేస్తున్నారని తెలిపారు. అందులో 8 లక్షల మంది కార్మికుల పేర్లు మాత్రమే సంక్షేమ బోర్డులో నమోదై ఉన్నాయని చెప్పారు. పెట్టుబడిదారులు, బడా వ్యాపారులకు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం కార్మికులకు మాత్రం కూలి పెంపు, రుణాలివ్వడం లేదన్నారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం ముఖ్యం

ఆహార భద్రతను, పౌష్టికాహారాన్ని అందుబాటులోకి తీసుకురావాలి

వ్యవసాయ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో వెంకయ్యనాయుడు

కోయంబత్తూర్,డిసెబర్18(ఆర్ఎన్ఎ): రైతులు పండించే ఉత్పత్తులకు సరైన ధర లభించడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడంతో పాటు కోట్లాది మందికి ఆహార భద్రతను, పౌష్టికాహారాన్ని అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉన్నదని ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

వ్యవసాయాన్ని ఓ పవిత్రమైన, బాధ్యతాయుతమైన వృత్తిగా అభివర్ణించిన ఉపరాష్ట్రపతి.. గ్రామీణ ఆర్థికవ్యవస్థకు వ్యవసాయమే వెన్నెముక అని వెంకయ్యనాయుడు తెలిపారు.

శుక్రవారం కోయంబత్తూరులోని తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయ 41వ స్నాతకోత్సవంలో ఆయన స్నాతకోప న్యాసం చేశారు. వరదలు, కరవు, ఉష్ణోగ్రత, వివిధ తెగుళ్లు, క్రిమిసంహారక మందుల ప్రభావాన్ని తట్టుకునేలా కొత్త వంగడాలను సృష్టించాల్సిన అవసరం ఉన్నదన్నారు. అన్ని ప్రతికూల వ్యవసాయ పరిస్థితులను తట్టుకునే వంగడాల ద్వారా భారతీయ వ్యవసాయాన్ని లాభసాటిగా, సుస్థిరంగా మార్చే దిశగా మార్గం సుగమం అవుతుందన్నారు.

భారతదేశ సంస్కృతి, నాగరికతలో వ్యవసాయం అంతర్భాగంగా ఉన్నదన్న ఆయన.. నేటికీ భారతదేశంలో 50శాతం మందికి పైగా వ్యవసాయమే జీవనాధారంగా ఉన్నారని చెప్పారు. అలాంటి వ్యవసాయాన్ని మరింత వృద్ధిలోకి తీసుకొచ్చేందుకు వనరులను సద్వినియోగం చేసుకుంటూ, ఉత్పత్తి పెంచే చర్యలు తీసుకోవడంతో పాటు వాటిని నిల్వ చేయగలిగే మౌలికవసతులను కూడా మరింతగా పెంచుకోవాల్సి ఉందన్నారు.

పరిశోధనల ఫలాలు రైతులకు చేర్చడంపైనా దృష్టిపెట్టాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు, పరిశోధకులకు సూచించారు.

సాంకేతిక ఆధారిత సుస్థిర వ్యవసాయాభివృద్ధికి కృషిచేయాలని తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులకు పిలుపునిచ్చిన ఉపరాష్ట్రపతి.. రైతుల ఆదాయం రెట్టింపుచేయడంతోపాటు ఆహార, పౌష్టికాహార భద్రతకు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు గవర్నర్ భన్వరీలాల్ పురోహిత్, ఉన్నతవిద్యాశాఖ మంత్రి కేపీ అన్బగళన్, పశుసంవర్ధక శాఖ మంత్రి రాధాకృష్ణన్, విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్ కుమార్‌తోపాటు పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, వర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పిసిసి చీఫ్‌గా బిసిలకు అవకాశం ఇవ్వాలి: విహెచ్

హైదరాబాద్,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): పీసీసీ చీఫ్‌గా ఈసారి బీసీలకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ ఢిల్లీ హైకమాండ్‌ను ఆ పార్టీ నేత వి. హనుమంతరావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీలు పీసీసీగా ఉన్నప్పుడే పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తుచేశారు.

ఇప్పుడున్న పరిస్థితుల్లో బీసీలకు ఇస్తేనే న్యాయం జరుగుతుంద ని సూచించారు. అలాగే పార్టీ బలపడుతుందని, రాష్ట్రంలో పుంజుకునే అవకాశాలు ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి పదవులు ఇవ్వొద్దని హితవు పలికారు. నాగార్జునసాగర్‌లో జానారెడ్డి చెప్పిన వారికే టికెట్ ఇవ్వాలని పేర్కొన్నారు. గ్యాస్ ధరల పెంపుపై కేసీఆర్.. కేంద్రాన్ని నిలదీయాలని వీహెచ్ డిమాండ్ చేశారు.

దామోదర్ దళం కోసం ముమ్మర గాలింపు

భద్రాద్రికొత్తగూడెం,డిసెబర్18(ఆర్ఎన్ఎ): సీపీఐ (మావోయిస్టు) రాష్ట్ర యాక్షన్ టీం కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ టార్గెట్‌గా పోలీసులు కూంబింగ్ మొదలు పెట్టారు.

దామోదర్ దళం కోసం గుండాల ఏజెన్సీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తున్నారు. గుండాల, కరకగూడెం, బయ్యారం ప్రాంతంలో మావోయిస్ట్ దామోదర్ దళం సంచారిస్తోందని ఎస్పీ సునీల్ దత్ తెలిపారు.

మావోయిస్టుల్లోకి రిక్రూట్‌మెంట్‌తోపాటు ఇన్‌ఫార్మర్లపై దాడులకు దామోదర్ సూత్రధారిగా భావిస్తున్నారు.

దీంతో దామోదర్‌ను పట్టిస్తే రూ.20లక్షల బహుమతి ఇస్తామంటూ ములుగు జిల్లా ఏజెన్సీలో వేసిన పోస్టర్లు కలకలం రేపుతున్నాయి.

ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వలపల్లి గ్రామానికి చెందిన బడే చొక్కారావు అలియాస్ దామోదర్ 1997లో అప్పటి పీపుల్స్‌వార్ గ్రూపులో చేరాడు.

ఘనంగా వివాహ మహోత్సవ వేడుకలు

రాజన్న సిరిసిల్లా, డిసెంబర్ 18 (నేటినిజం ప్రతినిధి): చందుర్తి మండలం బండ పల్లి గ్రామానిక

విశ్వకుగ్రామంలో భారతీయం..!

మనిషి సంఘజీవి. విశ్వమానవాళి శాంతియుత సహజీవనానికి, ఆనందమయ అనుభవానికి దోహదపడే అంశాలు అనేకం ఉన్నాయి. ప్రపంచ దేశాలు నిరంతరం అభివృద్ధి పథంలో నడవడానికి ప్రభుత్వ పథకాలు, సంస్థల ప్రయాసలు మరియు వ్యక్తుల ప్రయత్నాలు అమలు జరుగుచున్నాయి. ప్రపంచ దేశాల జనాభా, సామాజిక స్థితిగతులు, ఆర్థిక స్థితులు, సంపన్నులు, భాషలు, వయోవిభజన, పోషకాహార లభ్యత లాంటి అనేక ముఖ్య అంశాలను తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

ప్రపంచ జనాభా విభజన:

నేడు ప్రపంచంలోని 235 దేశాల జనాభా 738.2 కోట్లు(7.38 బిలియన్లు) ఉంది. ఇందులో 144.2 కోట్లతో (1.44 బిలియన్లు) చైనా (ప్రపంచ జనాభాలో 18.4 శాతం) అగ్రభాగాన నిలువగా 138.6 కోట్లతో (1.39 బిలియన్లు) ఇండియా (17.9 శాతం జనాభా) ద్వితీయ స్థానం మరియు 33.1 కోట్లతో (4.3 శాతం జనాభా) అమెరికా సంయుక్త రాష్ట్రాలు తృతీయ స్థానంలో చేరగా తరువాత స్థానాల్లో 27.5 కోట్లతో ఇండోనేషియా (3.5 శాతం) మరియు 22.3 కోట్లతో పాకిస్థాన్ (2.8 శాతం) దేశాలు ఉన్నాయి.

ప్రపంచ జనాభా వయోవిభజన:

ప్రపంచ జనాభాలో 2 బిలియన్లు 15 ఏండ్ల లోపు పిల్లలు, 1.4 బిలియన్లు వ్యవసాయ శ్రామికులు మరియు 1.7 బిలియన్ల సేవారంగాల కార్మికులు ఉన్నారు. ప్రపంచ జనాభాలో 14 ఏండ్ల లోపు పిల్లలు 26 శాతం, 15-64 మధ్య వయస్కులు 66 శాతం మరియు 65 ఏండ్లు దాటిన వయోవృద్ధులు 8 శాతం ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా 800 మిలియన్ల పారిశ్రామిక ఉద్యోగులు, 577 మిలియన్ల వయోవృద్ధులు (64 ఏండ్లు దాటిన వారు), 430 మిలియన్ల నిరుద్యోగులు మరియు 400 మిలియన్ల ఔత్సాహిక వేత్తలు ఉన్నారని అంచనా వేశారు.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ:

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 80 ట్రిలియన్ డాలర్లు ఉంది. అత్యంత బలమైన ఆర్థిక వ్యవస్థగల దేశంగా అమెరికా 19.39 ట్రిలియన్ డాలర్ల(24.4 శాతం)తో ప్రథమ స్థానంలో ఉంది. ద్వితీయ స్థానంలో 12.24 ట్రిలియన్ డాలర్ల(15.4 శాతం)తో చైనా, తృతీయ స్థానంలో 4.87 ట్రిలియన్ డాలర్ల(6.13 శాతం)తో జపాన్ ఉన్నాయి. ఇండియా ఆర్థిక వ్యవస్థ 2.6 ట్రిలియన్ డాలర్ల(3.27 శాతం)తో అభివృద్ధి పథంలో నడుస్తున్నది. అతి సంపన్నులుగా 500 మిలియన్ డాలర్లను అధిగమించిన ధనవంతులు అమెరికాలో 1830, చైనాలో 490, జర్మనీలో 430, జపాన్‌లో 390 ఉండగా ఇండియాలో 200 మంది మాత్రమే ఐశ్వర్యవంతులు ఉన్నారు.

ప్రపంచ జనాభా సామాజిక అంశాలు:

ప్రపంచ జనాభాలో 50 శాతం స్త్రీలు మరియు 50 శాతం పురుషులు ఉండగా, 51 శాతం పట్టణవాసులు మరియు 49 శాతం గ్రామీణులు ఉన్నారు. విశ్వ జనాభాలో 60 శాతం ఆసియా, 15 శాతం ఆఫ్రికా, 11 యూరప్, 9 శాతం దక్షిణ అమెరికా మరియు 5 శాతం ఉత్తమ అమెరికా వాసులు ఉన్నారు. ప్రపంచ జనాభాలో 23 శాతం ఇండ్లు లేని నిరాశ్రయులు, 17 శాతం నిరక్షరాస్యులు, 7 శాతం మాత్రమే డిగ్రీ చదివిన వారు, 30 శాతం ఇంటర్నెట్ వాడే వారు మరియు 75 శాతం చేతిలో సెల్ ఫోన్ కలిగిన వారు ఉన్నారని తేలింది. సురక్షిత తాగు నీరు లభించే జనాభా 87 శాతం మరియు 13 శాతం తాగు నీరు అందని ప్రజలు ఉన్నారు. రోజుకు 2 డాలర్ల కన్న తక్కువ సంపాదించే జనాభా 48 శాతం దారిద్ర్యరేఖ దిగువన ఉన్నారు.

ప్రపంచ భాషలు:

నేడు ప్రపంచవ్యాప్తంగా 7,117 భాషలను ప్రజలు మాట్లాడుతున్నారు. ప్రపంచ ప్రజల్లో 50 శాతం మంది 23 భాషలను మాత్రమే మాట్లాడుతున్నారు. భాషల్లో 12 శాతం చైనీస్, 5 శాతం స్పానిష్, 3 శాతం అరాబిక్, 3 శాతం బెంగాలి, 3 శాతం హిందీ, 3 శాతం పోర్చిగీస్ మరియు 66 శాతం ఇతర భాషలు మాట్లాడే ప్రజలు ఉన్నారు.

పోషకాహార లభ్యత:

పోషకాహారం అందే జనాభా 63 శాతం కాగా 21 శాతం స్థూలకాయులు, 15 శాతం పోషకాహార లోపం మరియు 1 శాతం ఆకలి చావుల దశలో ఉన్నారు.

ప్రపంచ మతాలు:

ప్రపంచంలో ముఖ్యమైన 12 మతాలలో 33 శాతం క్రిస్టియన్స్, 22 శాతం ముస్లిమ్స్, 14 శాతం హిందువులు, 7 శాతం బుద్ధిస్టులు మరియు 24 శాతం ఇతర మతాలకు చెందిన వారు ఉన్నారు.

ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు:

ప్రపంచవ్యాప్తంగా బిలియన్ డాలర్ల అతి పెద్ద కంపెనీల్లో 927 బిలియన్ డాలర్ల అమెరికన్ ఆపిల్ కొంపెనీ ముందు ఉంటుంది. చైనాకు చెందిన ఆలిబాబా కంపెనీ 499 బిలియన్ డాలర్లు, దక్షిణ కొరియాకు చెందిన సామ్‌సంగ్ 326 బిలియన్ డాలర్లు, నెధర్‌లాండ్‌కు చెందిన షెల్ కంపెనీ 307 బిలియన్ డాలర్లు మరియు స్విట్జర్‌లాండ్‌కు చెందిన నెస్లే కంపెనీ 237 బిలియన్ డాలర్లతో జాబితాలో ముందు వరుసలో ఉన్నాయి. ఇండియాకు చెందిన టాటా కంపెనీ 98 బిలియన్ డాలర్లుగా పేరొందింది. అత్యధిక బ్రాండ్ వాల్యూ కలిగిన కంపెనీలుగా ఆపిల్ (182.8 బిలియన్ డాలర్లు) మరియు గూగుల్ (132.1 బిలియన్ డాలర్లు) కంపెనీలుగా పేరొందాయి.

మన భారతదేశం జనాభాలో రెండవ స్థానంలో ఉన్నప్పటికీ ఇతర అంశాల్లో తక్కువ జనాభాగల చిన్న దేశాల కన్న తక్కువ స్థాయిలో ఉన్నది. అన్ని రంగాల్లో భారతదేశాన్ని అగ్రభాగాన నిలుపుటకు ప్రతి ఒక్కరు తమ వంతు చేయూతను ఇవ్వాలని కోరుకుందాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

తెలంగాణలో జాతీయ రహదారుల విస్తరణ

1,400 కిలోమీటర్ల జాతీయ రహదారులు అభివృద్ధి

21న వర్చువల్‌గా ప్రారంభించనున్న గడ్కరీ

-వెల్లడించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): తెలంగాణలో జాతీయ రహదారుల విస్తరణ కార్యక్రమానికి కేంద్రం ఆమోదం తెలిపిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈనెల 21న కేంద్రమంత్రి గడ్కరీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభిస్తారని చెప్పారు. తెలంగాణలో 1,400 కిలోమీటర్ల జాతీయ రహదారులు అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే 750 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులను ఎక్స్‌ప్రెస్ హైవేలుగా మార్పు చేస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో మంజూరైన పనులను త్వరగా పూర్తి చేస్తే.. పెండింగ్‌లో ఉన్న వాటికి కేంద్రం అనుమతిస్తుం దన్నారు. హైదరాబాద్ రీజినల్ రింగ్‌రోడ్డుకు త్వరలో అనుమతి లభించనుందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. అయితే రోడ్ల విస్తరణకు తెలంగాణ సర్కార్ సహకరించలేదన్నారు. దేశవ్యాప్తంగా భారతమాల పేరుతో జాతీయ రహదారుల అభివృద్ధి కార్యక్రమం చేపట్టింది కేంద్ర సర్కార్. 35,000 కిలోమీటర్ల జాతీయ రహదారులను కేంద్రం అభివృద్ధి చేస్తోంది. ఇందులో భాగంగా తెలంగాణలో 1,400 కిలోమీటర్ల జాతీయ రహదారులను భారత మాల పరియోజన అభివృద్ధి చేస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో అదనంగా, భారత మాల పరియోజన కింద 750 కిలోమీటర్ల ఎక్స్‌ప్రెస్‌వేలను కూడా అభివృద్ధి చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో రూ.13,100 కోట్ల జాతీయ రహదారుల ప్రాజెక్ట్‌లు పూర్తి అయ్యాయన్నారు. కాగా, ఇప్పటికే పూర్తయిన ఆరు ప్రాజెక్టులను జాతీయ అంకితం చేస్తుండగా, మరో 8 కొత్త ప్రాజెక్ట్‌లకు కేంద్ర మంత్రి గడ్కారీ భూమి పూజ చేయనున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. డిసెంబర్, 21న కేంద్ర మంత్రి గడ్కరీ వర్చువల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి కిషన్ రెడ్డి తదితరులు పాల్గొననున్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన యాదవసంఘం నేతలు

హైదరాబాద్,డిసెబర్18(ఆర్ఎన్ఎ): రాష్ట్ర గొల్ల, కుర్మ యాదవ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను హైదరాబాద్‌లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. యాదవులకు టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని ఈ సందర్భంగా వారు తెలిపారు. యాదవుల అభ్యున్నతికి పాటుపడుతున్న ప్రభుత్వానికి మా మద్దతు ఎప్పుడూ ఉంటుందని వారు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు మేకల రాములు యాదవ్, క్యామ మల్లేష్ యాదవ్, రాజారాం యాదవ్ ఎమ్మెల్సీ కవిత గారిని కలిసారు.

కేటీఆర్ పెళ్లిరోజు.. కానుకగా 300 మొక్కలు

కరీంనగర్,డిసెబర్18: కల్వకుంట్ల తారక రామరావు భావితరాలకు ఆదర్శ నాయకుడు. ఆయన ఏ కార్యక్రమం చేపట్టినా వినూత్నమైన ఆలోచనలతో కూడి ఉంటుంది. పది మందికి ఉపయోగపడే పనులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. తన పుట్టినరోజును హంగు, ఆర్భాటాలు లేకుండా జరుపుకుంటారు. ఈ ఏడాది కేటీఆర్ తన జన్మదినం నాడు.. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా కరోనా రోగులకు సేవలందించాలనే ఉద్దేశంతో అంబులెన్స్‌లను సమకూర్చి ఉదార స్వభావాన్ని చాటుకున్నారు.

ఈ కార్యక్రమాన్ని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు ప్రముఖులు ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వానికి అంబులెన్స్‌లను అందజేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి హరిత తెలంగాణ కోసం కృషి చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చిన సందర్భాలు అనేకం.

ఇవాళ కేటీఆర్ పెళ్లి రోజు సందర్భంగా ఆయనకు కానుకగా చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.

బోయినపల్లి మండలం కొదురుపాక మధ్యమానేరు జలాశయం బ్రిడ్జి వద్ద ఎమ్మెల్యే రవిశంకర్ 300 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడుతూ.. కేటీఆర్, శైలిమ దంపతులు ఆదర్శ దంపతులు అని ఎమ్మెల్యే కొనియాడారు. ఆ దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలుపుతూ మొక్కలు నాటామని చెప్పారు. కేటీఆర్ భవిష్యత్‌లో ఎన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. సముచితమైన నిర్ణయాలు తీసుకుంటూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంతో పాటు హరిత తెలంగాణ కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. ఆ స్ఫూర్తితోనే కేటీఆర్ పెళ్లిరోజు సందర్భంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటామని తెలిపారు. కుటుంబ సభ్యుల కంటే ప్రజలతో మమేకమయ్యే నాయకుడు తమకు దొరకడం అదృష్టంగా భావిస్తున్నామని ఎమ్మెల్యే రవిశంకర్ స్పష్టం చేశారు.

కేటీఆర్ పెళ్లిరోజు సందర్భంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే

కెటిఆర్ విజన్ ఉన్న నాయకుడన్న రవిశంకర్

కరీంనగర్,డిసెబర్18(ఆర్ఎన్ఎ): మంత్రి కెటిఆర్ భావితరాలకు ఆదర్శ నాయకుడని, ఆయన ఏ కార్యక్రమం చేపట్టినా వినూత్నమైన ఆలోచనలతో కూడి ఉంటుందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. పదిమందికి ఉపయోగపడే పనులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారన్నారు. శుక్రవారం కేటీఆర్ పెళ్లి రోజు సందర్భంగా ఆయనకు కానుకగా చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. బోయినపల్లి మండలం కొదురుపాక మధ్యమానేరు జలాశయం బ్రిడ్జి వద్ద ఎమ్మెల్యే రవిశంకర్ 300 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడుతూ.. కేటీఆర్, శైలిమ దంపతులు ఆదర్శ దంపతులు అని ఎమ్మెల్యే కొనియాడారు. ఆ దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలుపుతూ మొక్కలు నాటామని చెప్పారు. కేటీఆర్ భవిష్యత్‌లో ఎన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. సముచితమైన నిర్ణయాలు తీసుకుంటూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంతో పాటు హరిత తెలంగాణ కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. ఆ స్ఫూర్తితోనే కేటీఆర్ పెళ్లిరోజు సందర్భంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటామని తెలిపారు. కుటుంబ సభ్యుల కంటే ప్రజలతో మమేకమయ్యే నాయకుడు తమకు దొరకడం అదృష్టంగా భావిస్తున్నామని ఎమ్మెల్యే రవిశంకర్ స్పష్టం చేశారు. తన పుట్టినరోజును హంగు, ఆర్భాటాలు లేకుండా జరుపుకోవడమే గాకుండా, ఈ ఏడాది కేటీఆర్ తన జన్మదినం నాడు.. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా కరోనా రోగులకు సేవలందించాలనే ఉద్దేశంతో అంబులెన్స్‌లను సమకూర్చి ఉదార స్వభావాన్ని చాటుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు ప్రముఖులు ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వానికి అంబులెన్స్‌లను అందజేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి హరిత తెలంగాణ కోసం కృషి చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చిన సందర్భాలు అనేకం.

అస్తుల రిజిస్ట్రేషన్లలో ఆధార్ అడుగొద్దు

ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్లకు ఆధార్ అడగొద్దని హైకోర్టు ఆదేశించింది. ధరణిలో ఆస్తుల నమోదుపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. ఇరువాదనలు విన్న ధర్మాసనం ప్రభుత్వానికి కీలక ఆదేశాలిచ్చింది. రిజిస్ట్రేషన్ పక్రియలో ఆధార్ వివరాలు తొలగించాలని కోర్టు పేర్కొంది. కులం, కుటుంబ సభ్యుల వివరాలు కూడా తొలగించాలని, వ్యవసాయేతర రిజిస్ట్రేషన్లు యథావిధిగా కొనసాగించవచ్చని చెప్పింది. వ్యక్తి వివరాల కోసం ఇతర గుర్తింపు కార్డులు తీసుకోవాలని కోర్టు పేర్కొంది. ప్రభుత్వం ఇచ్చిన మ్యానువల్‌లో లొసుగులు ఉన్నాయని, స్లాట్ బుకింగ్, పీటీఐఎన్ నెంబర్‌లో ఆధార్ అడగొద్దని తెలిపింది. అయితే కేబినెట్ సబ్‌కమిటీ నిర్ణయం తీసుకుంటుందని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. సవరణకు వారం రోజులు గడువు ఇవ్వాలని ప్రభుత్వం, హైకోర్టును కోరింది

రాష్ట్రంలో వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్‌పై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ పక్రియలో ఆధార్ వివరాలు తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. సాఫ్ట్‌వేర్‌లో ఆధార్ కాలమ్ తొలగించే వరకు స్లాట్ బుకింగ్, పీటీఐఎన్ నిలిపివేయాలని సూచించింది. కులం, కుటుంబ సభ్యుల వివరాలు కూడా

తొలగించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. రిజిస్ట్రేషన్ ప్రకియలో ఇతర గుర్తింపు సర్టిఫికెట్లు అడగొచ్చని.. ఆధార్ వివరాలు మాత్రం సేకరించవద్దని స్పష్టం చేసింది. కోర్టుకు ఇచ్చిన హామీని ప్రభుత్వం ఉల్లంఘించిందని.. తెలివిగా ప్రజల సున్నితమైన సమాచారం సేకరిస్తే అంగీకరించబోమని స్పష్టం చేసింది. ప్రజల వ్యక్తిగత సమాచార భద్రతపైనే తమ ఆందోళనని.. సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసి సమర్పించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఆధార్ కార్డు వివరాలు ఎట్టి పరిస్థితుల్లో అడగవద్దంటూ ప్రభుత్వానికి మరోసారి స్పష్టం చేసిన హైకోర్టు? తదుపరి విచారణను జనవరి 20కి వాయిదా వేసింది.

జుట్టుపై తప్ప అన్నింటిపైనా పన్నులు

ఏలూరు ఘటనపై బయటకు చెప్పలేని అసమర్థత

స్థానిక ఎన్నికలు పెడితే జగన్ చిత్తుగా ఓడిపోతారు

మంత్రుల తీరు దారుణంగా ఉంది

-టిడిపి సమావేశంలో పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

విజయవాడ,డిసెబర్18(ఆర్ఎన్ఎ): జుట్టు మీద తప్ప అన్నింటిపైనా వైసీపీ ప్రభుత్వం పన్నులు వేసిందని టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆరోపించారు. ఏలూరు ఘటనకు కారణమేంటో బయటకి చెప్పలేని.. అసమర్థ, దద్దమ్మ ప్రభుత్వం వైసీపీదని మండిపడ్డారు. జగన్ ఒక వింత ముఖ్యమంత్రి అని ఎద్దేవా చేశారు. ఎన్నికలు పెడితే కరోనా వస్తుందని.. వేల మందితో మీటింగ్ పెడితే కరోనా రాదా అని ఆయన ప్రశ్నించారు. వైసీపీ నాయకులు డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. జగన్‌ను చిత్తుగా ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని విమర్శించారు. అలాగే టీడీపీ అధినేత చంద్రబాబుపై విమర్శలు చేస్తున్న వైసీపీ నేతలకు ఆ పార్టీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. నగరంలో శుక్రవారం జరిగిన టీడీపీ సమావేశంలో మాట్లాడిన ఆయన.. రాజకీయాల్లో ఓనమాలు రాని వాళ్లు కూడా చంద్రబాబు నాయుడిపై విమర్శలు చేస్తున్నారంటూ మంత్రి కొడాలి నానిని ఉద్దేశించి ఘాటుగా విమర్శించారు. రాజకీయ భిక్ష పెట్టిన వ్యక్తిపై విమర్శలు చేస్తున్నారని, కనీసం ఆ జ్ఞానం కూడా వారికి లేదన్నారు. ఆ దేవుడు కూడా క్షమించడని, వారిని మనిషనాలా... ఇంకేమైనా అనాలా అన్నది తనకు అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని... లేదంటే తగిన మూల్యం చెల్లిస్తారని అచ్చెన్న హెచ్చరించారు. రాష్ట్రంలో కొందరు మంత్రులు కుక్కల కంటే హీనంగా మాటాడుతున్నారని అచ్చెన్నాయుడు విమర్శించారు. మంత్రుల వ్యాఖ్యలు చూస్తుంటే చాలా బాధ కలుగుతుందన్నారు. 40ఏళ్ల సీనియర్ నాయకుడు చంద్రబాబుపై కొంతమంది నీచంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అయితే అలాంటి వ్యాఖ్యలు వాళ్లకంటే ఎక్కువగా మాట్లాడగలమని అన్నారు. కానీ సంస్కారం అడ్డొస్తుందన్నారు. ఆ మంత్రులు తాబేదారులుగా పని చేస్తున్నారని అచ్చెన్నాయుడు విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని, ఆ మంత్రులు చేసిన వ్యాఖ్యలను రాసుకుంటు న్నామని, ఎవరినీ వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించిన వ్యక్తులమని.. ఓర్పుతో ఉన్నామని, సహనం కోల్పోతే ఇక వైసీపీ నేతలు రోడ్డుమీద తిరగలేరని.. ఖబడ్దార్ మంత్రులారా, నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. మంత్రులకు దమ్ము, ధైర్యం ఉంటే అభివృద్ధిపై చర్చకు రావాలని అచ్చెన్నాయుడు సవాల్ చేశారు. మీ తప్పుల చిట్టా అంతా రాసుకుంటున్నామని పేర్కొన్నారు. మేం ఒక్క పిలుపునిస్తే రాష్ట్రంలో మీరు తిరగలేరని సవాల్ విసిరారు. మంత్రులు నోరు అదుపులో పెట్టుకోండి, ఖబడ్దార్ అని హెచ్చరించారు. బీసీలకు ఎవరేం చేశారో చర్చకు సిద్ధంగా ఉన్నామని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. మూడు రాజధానులూ కావాలా.. అమరావతి రాజధానిగా ఉండాలా అనే రెఫరెండంపై రాజీనామాకు నేను సిద్ధంగా ఉన్నానని టీడీపీ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ వ్యాఖ్యానించారు. కృష్ణా జిల్లా ఎమ్మెల్యేలు రాజీనామాకు సిద్ధమా అని ఆయన ప్రశ్నించారు. మంత్రులకు ధైర్యముంటే రాజీనామా చేసి.. ప్రజాక్షేత్రంలో తేల్చుకునేందుకు రావాలని సవాల్ విసిరారు. ప్రజల తీర్పు మూడు రాజధానులకు అనుకూలంగా ఉంటే.. టీడీపీ అధినేత చంద్రబాబుతో పాటు నేను రాజకీయ సన్యాసం చేస్తానని ఆయన తెలిపారు. జగన్, వైసీపీ నాయకుల డ్రామాలను ప్రజలు నమ్మరని గద్దె రామ్మోహన్ ఆరోపించారు. దుర్మార్గుడికి కోరుకుంటే ఎంత నష్టమో రాష్ట్ర ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారని టీడీపీ ఎంపీ కేశినేని నాని అన్నారు. అమరావతిని ప్రపంచానికే అద్భుత నగరంగా తీర్చిదిద్దాలని చంద్రబాబు తపించారన్నారు. రాష్ట్రానికి, దేశానికి ఆర్థిక శక్తిగా తయారు చేసేందుకు ప్రణాళికలు రచిస్తే జగన్ నాశనం చేశారని మండిపడ్డారు. గుప్పెడు ఇసుక ఇవ్వలేని జగన్ మూడు రాజధానులు కడతానంటే ఎవరు నమ్ముతారని కేశినేని నాని అన్నారు. మెజారిటీ ఎంపీలు ఇస్తే కేంద్రం మెడలు వంచుతామన్న సీఎం జగన్ మోదీ, అమిత్ షా కాళ్లపై పడుతున్నారని ఎద్దేవా చేశారు. లాలూచీ, స్వార్థ ప్రయోజనాల కోసమే జగన్ ఢిల్లీ పర్యటనలు చేస్తున్నారని విమర్శించారు. ఆస్తిపన్ను పెంపు వల్ల ఎంత నష్టమో ప్రజలకు వివరించాలని, ప్రతి పథకాన్ని ఆర్భాటంగా ప్రకటిస్తూ 90 శాతం మందికి కోత విధిస్తున్నారని, అన్ని రంగాల్లో విఫలమైన భోగస్ ముఖ్యమంత్రి జగన్ అని కేశినేని నాని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు వర్లరామయ్య, నెట్టెమ్ రఘురామ్. తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడపడుచుల మేనమామ తోట రామ్‌కుమార్

పేదింటి ఆడబిడ్డలకు అడిగిందే తడవుగా నేనున్నానని వారి వివాహాలకు ఆర్థిక సహాయం



రాజన్న సిరిసిల్లా, డిసెంబర్ 18 (నేటి నిజం ప్రతినిధి): వేములవాడ పట్టణానికి చెందిన గుండి అఖిల వివాహానికి 10,000 రూపాయలు, అలాగే మనాల గ్రామానికి చెందిన కుక్కల దివ్య వివాహానికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు .ఇద్దరు పేదింటి ఆడపడుచుల పాలిటీ ఆత్మబంధువు గా వ్యవహరిస్తూ తన వంతుగా ఆర్థిక సహాయ సహకారాలు అందజేస్తున్న టి ఆర్ కే ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు తోట రామ్ కుమార్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు . అడిగిందే తడవుగా నేనున్నానంటూ పేదింటి ఆడపడుచుల మేనమామ గా మారి వివాహ బాధ్యతల్లో తన వంతు సహాయ సహకారాలు అందించారు . శుక్రవారం రోజున వేములవాడ పట్టణంతోపాటు రుద్రంగి మండలంలోని మానాల గ్రామాల్లో జరిగిన వివాహాలకు తనవంతుగా ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు . వేములవాడ పట్టణంలో ని గుండి అఖిల తోపాటు మానాల గ్రామానికు కుక్కల దివ్య వివాహా నికి ట్రస్ట్ డైరెక్టర్ మొట్టలమహేష్ కుమార్ చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేశారు.పచ్చని పందిరి సాక్షిగా జరిగిన ఈ కార్యక్రమానికి చలించిన బంధుమిత్రుల టి ఆర్ కే ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు తోట రామ్ కుమార్ పాటు ట్రస్ట్ సభ్యులను అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంగవరం శ్రీధర్, ఎంక్వైరీ టీమ్, వర్కింగ్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు

పండుగను సంబురంగా జరుపుకోవాలనే క్రిస్మస్ కానుకలు

ఆదిలాబాద్, డిసెంబర్ 18: అన్ని వర్గాల ప్రజలు తమ పండుగలనుసంతోషంగా జరుపుకోవడానికి ప్రభుత్వం సాయం అందిస్తుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆయన క్రిస్మస్ గిఫ్ట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయడంతో పాటు రంజాన్ తో పాటు క్రిస్మస్ గిఫ్ట్ లను సర్కారు ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు.

వివిధ వర్గాలకు చెందిన పేద కుటుంబాలు ఆర్థిక సమస్యలతో పండుగలను సరిగా జరుపుకోలేని పరిస్థితి ఉంటుందని, సర్కారు అందించే సాయం వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ టీఆర్ఎస్ నాయకులు అక్బానీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్గొన్నారు.

ఎపి సిఎస్ నీలం సాహ్నికి సిఎం జగన్ సన్మానం

-ఆమె సేవలను గుర్తు చేసుకున్న కేబినేట్

అమరావతి,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న నీలం సాహ్ని ఈనెలాఖరునకు తన పదవికి విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో సీఎస్ సాహ్నిని శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఘనంగా సత్కరించారు. కేబినెట్ సమావేశంలో సీఎం జగన్‌తోపాటు మంత్రి మండలి సభ్యులు ఆమెను సత్కరించారు.

కాగా 2019 నవంబర్ 14న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నీలం సాహ్ని పదవి బాధ్యతలు చేపట్టారు. విభజన తర్వాత ఏపీ తొలి మహిళా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఆమె నియమితులయ్యారు. సాహ్ని 2018 నుంచి ఇప్పటివరకూ కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిత శాఖ కార్యదర్శిగా వ్యవహరిం చారు. ముగిసిన ఏపీ కేబినెట్ భేటీ

1984వ ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన నీలం సాహ్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో.. మచిలీపట్నంలో అసిస్టెంట్ కలెక్టర్‌గా పని చేశారు. టెక్కలి సబ్ కలెక్టర్‌గా, నల్గొండ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పని చేశారు. మున్సిపల్ పరిపాలన విభాగం డిప్యూటీ